VISALAANDHRA VIJAYAWADA Phone No. 375

విశాలాంధ్ర

6 పేజీలు 6 నయాపైసలు రిజిష్టరు నెం. 193

సంపుటి 8] విజయవాడ • ఏప్రిల్ 16 1959 • గురువారం [సంచిక 7

ప్రపంచంలో కెల్లా ఎత్తు ప్రదేశంలో వున్న చైనా పట్టణం

హాంకాంగ్, ఏప్రిల్ 15

ప్రపంచంలో అన్నింటికంటే ఎత్తయిన ప్రదేశంలో వున్న పట్టణం టెంచౌనా అని చైనావారు ప్రకటించారు. ఈ పట్టణం సముద్ర మట్టానికి 18000 అడుగుల ఎత్తునవుంది. టెంచౌనా, చైనాలోని చింఘాయి రాష్ట్రంలోవుంది.

తుంపాల పంచదారఫ్యాక్టరీని తరలించరాదు

కేంద్ర ఆహారశాఖామంత్రికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15

అఖిల భారత కిసాన్‌సభ అధ్యక్షులు శ్రీ ఎ. కె. గోపాలన్ తుంపాల ప్రాంతీయ చెరకు ఉత్పత్తిదారుల సంఘాధ్యక్షులు శ్రీ కోడుమంటి గోవిందరావు, పార్లమెంటు సభ్యులు శ్రీ తరిమెల నాగిరెడ్డి, టి. బి. విఠలరావు గార్లు నేడు ఆహారశాఖా మంత్రి శ్రీ ఎ. పి. జైన్‌ను కలుసుకొని తుంపాల పంచదార ఫ్యాక్టరీని మరో చోటకు తరలించడానికి అనుమతి యివ్వరాదని కోరుతూ ఒక మెమొరాండం సమర్పించారు.

మృతవీరులను సంస్మరిస్తూ ప్రజా ఉద్యమాలు నిర్మించండి

లక్షమంది హాజరైన తుమ్మలపాలెంసభలో శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారి ఉద్బోధ

తుమ్మలపాలెం, ఏప్రిల్ 14

మృతవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, ప్రజా ఉద్యమాలనుపటిష్ఠంచేసుకుంటూముందుకుసాగాలనీ, ప్రదేశ్ కమ్యూనిస్టుకమిటి కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు గారు గుంటూరుజిల్లా తుమ్మలపాలెంలో నిన్న జరిగిన మృత వీరుల స్మారకసభలో ఉపన్యసించారు. మహారథరథం చుట్టుపట్ల గ్రామాలనుండి సుమారు లక్షమంది హాజరయ్యారు.

గుంటూరు జిల్లా కరవరావుపేట తాలూకా తుమ్మలపాలెంలో 1949లో కాంగ్రెసు ప్రభుత్వం 22 మంది ప్రజా సేవకులను కాల్చి చంపింది. వారినుండి ప్రతిఏటా ఇక్కడ హుతవీరుల స్మారకోత్సవాలు జరుగుతున్నాయి.

చుట్టుప్రక్కల గ్రామాలనుండి స్త్రీలు పురుషులు ఎర్రజెండాలు పట్టిన బండ్లమీద ప్రభలతో సభా యంత్రం చేశారు తుమ్మలపాలెం చేరుకున్నారు.

మహాసభకు గుంటూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పంగులయ్య కొటేశ్వరరావుగారు, అధ్యక్షత వహించారు. కేరళ కమ్యూనిస్టు నాయకులు మాజీ సభ్యులు శ్రీ వి. పి. నాయర్, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరావుగార్లు ప్రసంగించారు.

సభా ప్రారంభంలో తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కొండ్రుంట వెంకటేశ్వర్లు నాయకులను పరిచయం చేశారు.

శ్రీ వి. పి. నాయర్ కేరళ కమ్యూనిస్టు మంత్రివర్గం గత రెండేండ్లలో సాధించిన విజయాలన్నిటినీ వివరిస్తూ ఇలా అన్నారు:

కేరళలో కాంగ్రెసు పాలన, కేంద్రమూ ఆహార విషయంలో కష్టాలను కల్పించాయి. ప్లానింగు కమిటీలలో ఆహార బఫర్ సంస్థలలో ఉన్న కాంగ్రెసు సభ్యులు కాటి కమతేలకి హాని కలుగుతుందని కేంద్రప్రభుత్వం కేరళకు ఆహారం అందించలేదు. ఆంధ్రప్రదేశ్‌నుండి బియ్యం సరఫరా కాకపోయింది.

ఆంధ్రప్రదేశ్‌లో కేంద్రం మూసివేసిన లక్షలటన్నుల ధాన్యం నీకరించింది. మా రాష్ట్రానికి పంపలేదు. బొంబాయి, కలకత్తా తదితర ప్రాంతాలకు మాత్రం పంపారు. మా రాష్ట్రంలోని గిడ్డంగులలో నిల్వవున్న ధాన్యాన్ని సయితం బొంబాయికి తరలించారు. మా రాష్ట్రంలో మాకు కావలసిన బియ్యంలో సగమే ఉత్పత్తి అవుతున్నా, అన్ని రాష్ట్రాలకంటే ఆహార పదార్థాలధరలు కేరళలోనే తక్కువ అనేవిషయాన్ని కేంద్రఆహార మంత్రి చెప్పారు.

కేంద్రప్రభుత్వం కేరళకు నిధులు విడుదలచేస్తున్నదీ. మొదటి ప్రణాళికలోగాని, రెండవ ప్రణాళికలోగాని కేరళలో కనీసం ఒక్క పెద్దపరిశ్రమ నైనా స్థాపించేందుకు పూనుకోలేదు. అలాంటి రాష్ట్రం అది ఒక్కటే.

ఇన్ని అవాంతరాలను అధిగమించి ప్రజలకు చేయగలిగినంతా చేస్తున్నాం. మా రాష్ట్రంలో కమ్యూనిస్టు కార్యకర్తలు, నిజాయితీ గల ప్రజలయొక్క, ఇతర రాష్ట్రాలలోగల ప్రజల యొక్క అండదండలతో ముందుకు పోతున్నది. కేరళ ఇతర రాష్ట్రాలన్నిటికీ ఆదర్శప్రాయంగా తయారైంది. హుతవీరుల త్యాగాల పుణ్యంతోనే రాబోవు రెండు సంవత్సరాలలోనూ ప్రజలకు ఎన్నికలలో చేసిన వాగ్దానాలను నెరవేర్చుతుంది.

పవిత్రమైన ఈరోజున హుతవీరుల ఆశయాలను ముందుకుతీసుకొనిపోయి, వారి బాటనే ప్రజలు చేయవలసిన కర్తవ్యం కోసం కలసికట్టుదనంతో కృషి చేస్తామని శపథం తీసుకొందాం"

తిరుపతి శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు ఇలా ఉపన్యసించారు

"కాంగ్రెసు పాలనకు అహంకారపూరితమైన హుతవీరులను వీరోచితంగా పంస్మరించుకొంటున్నాం.

వారు దేనికోసం ప్రాణాలను బలిగావించారో వారంతగా ప్రజల హృదయాలను చూరగొన్నారో స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ హుతవీరులను కాంగ్రెసు ప్రభుత్వం పొట్టనబెట్టుకొన్నప్పుడు ప్రజలు ఇంతగా ప్రేమిస్తున్నారని వారికి తెలియదు.

కాంగ్రెసు పాలనక్రింద ప్రజలెన్నో బాధలు పడ్డారు. ఈ బాధలకు ముక్తి ఎప్పుడు?

ఈ ప్రపంచంలోని చరిత్రంతా తిరగవేసినా త్యాగంలేకుండా ఏఒక్క మంచివిషయం జరగలేదనేది స్పష్టమవుతుంది. చిన్న చిన్న మార్పులకే ఎంతో త్యాగాలు చేయవలసి వచ్చింది

(మిగతా 2 వ పేజీలో)

టిబెట్ తిరుగుబాటు రాజకీయమైనదే

మత సంబంధమైనది కాదని బర్మా మాజీ ప్రధాని

న్యూయార్క్, ఏప్రిల్ 15

టిబెట్‌లో జరిగిన తిరుగుబాటు మత సంబంధమైనది కాదనీ, రాజకీయమైనదేనని తాను అభిప్రాయపడుతున్నానని, బర్మా మాజీ ప్రధాని యూ-నూ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు.

టిబెట్‌లో మత స్వాతంత్ర్యం గలదని నేను నమ్ముతున్నాను. కమ్యూనిస్టు పరిపాలన వచ్చిన తరువాతే చైనాలో ఇతరత్రకంటే బౌద్ధానికే పాలనలో కంటే ఇంకా హెచ్చు మత స్వాతంత్ర్యం ఏర్పడింది" అని యూ-నూ అన్నారు.

ప్రపంచానికి శాంతిచ్చిన కూటమి చైనా గౌరవిస్తుందనే నా నమ్మకం తనకు గలదన్నారు.

టిబెట్‌లో సాధ్యమైనంత త్వరలో స్థానిక స్వపరిపాలనను ఏర్పరచడానికి తగిన సూచనలను చేయడానికి అఖిల చైనా ప్రతినిధిబృందాన్ని పంపుతామని నిశ్చయించడం అభినందనీయమని యూ-నూ పేర్కొన్నారు.

టిబెట్‌లో జరుగుతున్న ఘటనలను గురించి చైనా కేంద్ర ప్రభుత్వానికి పూర్తి వివరాలు తెలియక పోవచ్చునని అంచనాలను అందరి గౌరవాన్ని పొందిన ఒకచైనా జాతీయ నాయకుని నాయకత్వాన ఒక ప్రతినిధివర్గాన్ని అక్కడ పరిస్థితులను స్వయంగా పరిశీలించడానికి పంపడం అవసరమని యూ-నూ అన్నారు.

ఆ ప్రతినిధివర్గం ఈ క్రింది విషయాలను గురించి పరిశీలించి నివేదిక చేయవలసిన్నారు

1. టిబెట్‌లోనూ నేటి సంఘటనలకు గల నిజమైన కారణాలు.

2. సాధ్యమైనంత త్వరలో టిబెట్ ప్రజలకు స్వాతంత్ర్యప్రదానం చేయడానికి మార్గాలను కనుగొనడం.

3. టిబెట్ ఆంతరిక వ్యవహారాల్లో విదేశాల జోక్యం కల్పించుకోకుండా అవసరమైన రక్షణ చర్యలను సూచించడం.

చైనాపై దురాక్రమణకు టిబెట్‌ను ఒక కేంద్రంగా విదేశ రాజ్యాలేవీ ఉపయోగించుకోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించాలి.

విలేఖరులు అడిగిన ప్రశ్నలకు యూ-నూ సమాధానం చెపుతూ ఆ ప్రతినిధివర్గంలో చైనావారు మాత్రమే వుండాలని తన అభిప్రాయమన్నారు. ప్రపంచశాంతికోసం, చైనా ప్రయోజనాల కోసమే తాను ఈ సూచనను చేస్తున్నానని, అందుకనే చైనావారు తన ప్రతిపాదనను అంగీకరించే విషయాన్ని పరిశీలించాలని ఆయనన్నారు.

దలైలామాతో నెహ్రూ భేటీ ఏప్రిల్ 24 న

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

ప్రధానమంత్రి నెహ్రూ, అఖిల భారత యాత్రిక సహాయ సంఘానికి ప్రారంభోత్సవం జరపడానికై ఈనెల 24 ముస్సూరీకి వెళ్ళినప్పుడు, దలైలామాను కలుసుకొని మాట్లాడుతారని భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ యస్. దత్తు నేడు ధృవపరచారు. అప్పటికి దలైలామా ముస్సూరీలోనే వుండగలరని దత్తు అన్నారు.

దలైలామాను చూడడానికి అక్కడికి చేరిన ప్రజలకు దలైలామా దర్శనమిస్తారని, పత్రికా విలేఖరులకు ఆయన తన అభిప్రాయాలు తీసుకొనే అవకాశాలిస్తారని దత్తు తెలియజేశారు.

దలైలామా ఏదైనా పత్రికా ప్రకటన చేయదలచారో లేదో తనకు తెలియదని, కాని వారు ప్రకటన చేయదలిస్తే అది అందరికీ అందేవిధంగా చేస్తానని అన్నారు.

పాకిస్తాన్ జరిపిన ఘోరమైన చర్య

మానం కూల్చివేతపై ప్రధాని నెహ్రూ వ్యాఖ్య

మద్రాసు, ఏప్రిల్ 14

'నాలుగురోజుల క్రిందట నిరాయుధంగా వున్న మన కెనెట్రా జెట్ విమానాన్ని పాకిస్తాన్‌వారు కూల్చివేశారు. బహుశా ఇలాంటి ఘటనా ప్రపంచంలో మరెక్కడా జరిగివుండదని నేను అనుకొంటున్నా' అని ప్రధానినెహ్రూ నేడిక్కడ బహిరంగ సభలో మాట్లాడుతూ అన్నారు.

పాకిస్తాన్ చర్యను గురించి ఆయన ఇంకా ఇలా అన్నారు:

విమాన చోదకుడూ, నావిగేటరూ తెలివి తక్కువగా వ్యవహరించారే అనుకొందాం. అయినా ఒక మిత్రదేశానికి సంబంధించిన విమానాన్ని కూల్చివేయడం జరిగిందికదా! ఒకమిత్రదేశానికి చెందిన విమానాన్ని కూల్చివేయడం ఈ విశాల ప్రపంచంలో బహుశా యిదే మొదటి సంఘటన అయివుండవచ్చు. అయినప్పటికీ మేము ఉద్రేకపడలేదు. ఎందుకల్లవంటే ఇది పాకిస్తాన్ ప్రజల తప్పుకాదు. వారి అధికారులు ఎల్లప్పుడు తుపాకులను కాల్చడానికి సంసిద్ధంగా వున్నారన్న విషయమే ఈ సంఘటన కలవర పుట్టేలా స్పష్టంగా బోధపడుతుంది.

అసిఫ్‌నగర్ ఉపఎన్నిక నామినేషన్లు

హైదరాబాద్, ఏప్రిల్ 14

అసిఫ్‌నగర్ ఉపఎన్నికలో దాఖలు చేసిన నామినేషన్ల స్క్రూటినీ నేడు పూర్తి అయింది. అయిదు నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు రిటర్నింగ్ ఆఫీసరు ప్రకటించారు. ఏప్రిల్ 18 వ తేదీతో ఉపసంహరణల గడువు ముగుస్తుంది. పోలింగ్ మే 10 వ తేదీన జరుగుతుంది.

మ్యాప్లు ఈ పూర్తి కార్యక్రమానికి ప్రజలు పురికొల్పుతున్న శక్తి అని అన్నారు.

టిబెట్ సమస్య చైనా ఆంతరంగిక విషయం

ఇండోనేషియా రాయబారి ప్రకటన

సింగపూర్, ఏప్రిల్ 14

టిబెట్టులో చైనా తీసుకొన్న చర్యలపై ఇండోనేషియా ప్రభుత్వ వైఖరి ఏమిటని విలేఖరులు ప్రశ్నించగా పెకింగ్‌లోని ఇండోనేషియా రాయబారి సోర్జో ఇలా అన్నారు: "అది చైనా ఆంతరంగిక విషయం. ఇతర దేశాల ఆంతరంగిక విషయాలలో మేము జోక్యం కలిగించుకోము. ఇతరులు మా ఆంతరంగిక విషయాలలో జోక్యం కలిగించుకోకూడదని మా భావం.

సోర్జో పెకింగు నుండి వెడుతూ ఇక్కడ కొంతసేపు ఆగారు. చైనావారు తమ దేశాన్ని, కరవేశంతో పునర్నిర్మించుకొంటున్నారనీ, ప్రజాశక్తి అనీ అన్నారు.

కేరళ మంత్రివర్గం సాధించిన విజయాలను వివరిస్తూ పార్లమెంటు సభ్యులు శ్రీ వి. పి. నాయర్ ప్రసంగం

తెలంగాణాకాంగ్రెసు నాయకుల దౌర్జన్యాలు

రామన్న పంచాయితీ ఎన్నికల దృష్ట్యా తీవ్రమౌతున్నాయని శ్రీ రావి నారాయణరెడ్డిగారి ఖండన

(వి వి) హైదరాబాద్, ఏప్రిల్ 15

పంచాయితీ ఎన్నికలలో గెల్పొందడానికి ప్రభుత్వయంత్రం అనేక అపమార్గాలను అవలంబించుతూందనీ, విచ్చలవిడిగా దౌర్జన్యకాండకు హత్యలకుకూడా ఒడిగట్టుతూందనీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డిగారు నేడు ఖండించుతూ ఒక ప్రకటన చేశారు

ప్రకటనలో ఆయన ఇలా తెలియజేశారు

"పంచాయితీ ఎన్నికల దగ్గర పడుతున్న కొలదీ రాష్ట్రంలో కాంతిభద్రతల పరిస్థితి మరింత దిగజారిపోతోంది. ఎన్నికలలో ఏదో విధంగా గెల్పొందడానికి అధికారవర్గంవారు అనేక అపమార్గాలను, దౌర్జన్యకాండను చిట్టచివరకు హత్యలకు గూడా దిగుతున్నారు.

నల్లగొండ జిల్లా మిర్యాలగూడెం తాలూకా ముప్పారంలో ఇటీవల కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన సభ జరుగుతుండగా ఒక భూస్వామి సభలోని ఒకరిపై ఆయుధాలు తుపాకి కాల్చి ఒకను చెవరగొట్టాడు. గుంటూరు జిల్లాలోని దాచేపల్లిలో ఒక కాంగ్రెస్‌వాది పట్టపగలు ఒక కమ్యూనిస్టును కాల్చి చంపాడు. ఇది ఒక ఘోరమైన రాజకీయ హత్య.

వరంగల్ తాలూకా రామాపురం గ్రామంలో నిన్నటిరోజున శ్రీ అప్పారావుగారి యింట్లో కమ్యూనిస్టు కమిటీ సమావేశం జరుగుతూంది. గ్రామపం

(మిగతా 4 వ పేజీలో)

బానిసత్వంనుండి టిబెట్టు ప్రజల విముక్తి

ప్రజాతంత్ర సంస్కరణలకు అనుకూల పరిస్థితి లేర్పడ్డాయని చౌ ఎన్ లై

హాంకాంగ్, ఏప్రిల్ 14

'పంచన్‌లామా నాయకత్వాన ఏర్పడిన టిబెట్ సన్నాహక కమిటీ, త్వరలోనే టిబెట్‌లో స్వయం పరిపాలనా వ్యవస్థాపన చేయగలదని విశ్వసిస్తున్నానని చైనా ప్రధాన మంత్రి చౌ ఎన్ లై నేడిక్కడ అన్నారు

జాతీయ ప్రజా మహాసభలో టిబెట్టు ప్రతినిధిగా పాల్గొన్న మాపుతున్న శ్రద్ధాళువులకు పంచన్‌లామా ఇక్కడికివచ్చిన పంచన్‌లామా గౌరవార్థం జరిగిన విందులో చౌ ఎన్ లై ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

టిబెట్టు ప్రజానీకంలో అత్యధిక సంఖ్యాకులు, క్రూరమైన అంధకార బంధురమైన బానిసత్వం నుండి విముక్తి పొందాలని కాంక్షిస్తున్నారు.

దుష్టమైన ఈ సాంఘిక వ్యవస్థను క్రమక్రమంగా సంస్కరించాలని టిబెట్టులోని పైతరగతులలోనూ మధ్యతరగతి వర్గాలలోనూ గల దేశభక్తులు కోరుతున్నారు

టిబెట్టు ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా, టిబెట్టు జాతీయోన్నతి దృష్ట్యా, కేంద్ర ప్రభుత్వం టిబెట్టులో సంస్కరణలను ప్రవేశపెట్టడంలో జోరుపాటు చూపకూడదనీ, తగిన సమయం తప్పేవరకు వేచివుండాలని నిర్ణయించింది. కాని టిబెట్టులోని అభివృద్ధి నిరోధకులు మాతృదేశానికి ప్రజలకు ద్రోహంచేసి, తమ్ము తాము నాశనం చేసుకొన్నారు. కాని వారి ఈ ఆత్మ వినాశనంతో, టిబెట్టులో ప్రజాతంత్ర సంస్కరణలు ప్రవేశపెట్టడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి.

"ఇకముందు టిబెట్టు ప్రజానీకం దారిద్ర్యంనుండి అజ్ఞానంనుండి విముక్తి పొంది సుఖమయమయిన, సౌభాగ్యవంతమయిన భవిష్యత్తువైపు పురోగమిస్తారని మా దృఢవిశ్వాసం."

టిబెట్టు ప్రజాస్వామ్య చైనా ప్రభుత్వం టిబెట్టు ప్రజల హృదయ పూర్వకంగా బతకవస్తున్నారని పంచన్‌లామా అన్నారు.

దలైలామాను గురించి ఆందోళన

ఈ వార్తను ప్రసారం చేసిన పెకింగ్ రేడియో ఇంకా ఈదిగువ విశేషాలు పేర్కొనింది:

తిరుగుబాటుదారులు బలాత్కారంగా తరుమెంట లామాను తీసికొని వెళ్ళిన దలైలామాను గురించి ఎంతో ఆందోళన చెందుతున్నానని చౌ ఎన్ లై తన ప్రసంగంలో అన్నారు.

టిబెట్టులోని తిరుగుబాటును ప్రజా విరోధులు సైన్యాలతో ఇంచుమించు అణచివేశారని చౌ ఎన్ లై అన్నారు

పంచన్‌లామా సమాధాన చెప్పుతూ "తిరుగుబాటుదారులు మా ప్రజా ప్రతినిధివాడుతోను చంగ్ కై షేక్ మనుషులతోనూ మరికొన్ని దలైలామాను బలాత్కారంగా ఎత్తుకొని పోవడం ఎంతో ఖేదకరమైన విషయమని అన్నారు.

టిబెట్టు చరిత్రలో ఒక నూతనాధ్యాయం ప్రారంభమయిందని ఈ వార్తను ప్రసారం చేస్తూ పెకింగ్ రేడియో వ్యాఖ్యానించింది.

వెంకటేశ్వర నవల అమ్మకానికి సిద్ధముగానున్నవి. వెల 0.60 న పై (పోస్టేజి అదనం) ప్రతులకు విశాలాంధ్ర ప్రచురణాలయం విజయవాడ-2

వికారి నామ సంవత్సర
చాంద్రమాన చైత్రమాసం
శుద్ధ అష్టమి రా. 8-5
పునర్వసు ఉ. 10-7

విశాలాంధ్ర

గురువారం 16-4-1959

సర్వేయర్లకు శ్రీముఖాలు

1947 లో జమీందారీల రద్దు చట్టం అమల్లోకి రాగానే ఆంధ్ర ప్రాంతంలోని ఎస్టేట్లన్నిటినీ సర్వే చేయటంకోసం ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం తొమ్మిది సర్వే దళాలను, రెండు రేంజి ఆఫీసులనూ ఏర్పర్చింది. ఈ పది పన్నెండేళ్ళ నుంచి, వీటిలో సుమారు 2080 మంది పని చేస్తున్నారు.

ఈయేడు ఎస్టేట్లను సర్వే చేయడం పూర్తయింది. అక్కడి తీరిందిగనుక, మిమ్మల్ని ఇంకా ఉద్యోగాలనుంచి తీస్తున్నామంటూ నెల రోజుల నోటీసుతో, ఏప్రిల్ ఒకటో తేదీన, ఆంధ్ర ప్రభుత్వం వీరికి శ్రీముఖం పంపింది.

ఏప్రిల్ 30వ తేదీన, మాపం! యీ రెండు వేల మందికీ ఉద్యోగాలనుంచి ఉద్వాసన చెప్పనున్నారన్నమాట.

లోగడ ఒకసారి—శాసనసభలోనే అనిగుర్తు—ఈ సర్వేదళాల ప్రసక్తి రాగా, తిరిగి ఉద్యోగాలు చూపించే విషయం ఆలోచిస్తామని రెవెన్యూ మంత్రి, ముఖ్యమంత్రి వాగ్దానంచేశారు.

మరి ఆ మాటలు, ఆలోచనలూ ఏమైనాయో!

ఈ సర్వేయర్లు మాత్రం "రేపటి మాటేమిటి?" అని దిగులుపడుతున్నారు.

ఇన్నాళ్ళూ విసు పడ్డ శ్రమ కూడా సామాన్యమైనదికాదు. ఊరనక - పల్లెనక, చెట్టనక - పుట్టనక ప్రతిచోటకూ వెళ్ళి భర్వేచేశారు ఒక పొలంనుంచి ఇంకొక పొలానికి ఒక పొలి మేరనుంచి ఇంకొక పొలి మేరకు, ఎండనక - వాననక, ఈ పది పన్నెండేళ్ళుగానూ కాలికి బలపం కట్టుకొని తిరిగారు.

కష్టపడి, ఇంతదాకీ చేసినా ప్రభుత్వం వీరి ఉద్యోగాలను ఖాయంచేయలేదు. ఎంతసేపూ 'కాంట్రాక్టిక' మనడం తప్పితే ఆ ప్రాబేమన్ ఎంతకాలమో కూడ చెప్పలేదు. ఇందులో చాలామందికి ఇంక్రిమెంట్లుసైతం యివ్వలేదు. ఇవేమీ చేయకపోగా, రేపటినుంచి అసలుఉద్యోగాలకే ఎరుపెట్టి నుండటం చాల బాధాకరమైన విషయం.

ప్రభుత్వం తొందరపడి వీరిని తీసివేయకుండా, అత్యవసరమైన ఇతర కార్యకలాపాల్లో ఇముడ్చుకోడానికి మార్గాల నన్వేషించటం అవసరం.

మనసుంటే మార్గాలు కక్కపోవు.

ఇప్పటివరకూ జమీందారీ గ్రామాల్లోనే సర్వే జరిగింది గాని, ఈనాం గ్రామాలను, అగ్రహారాలనూ ముట్టుకోలేదు. అక్కడకూడా సర్వే చేయించాలని చాలకాలంనుంచి ఆందోళన జరుగుతోంది. అయినప్పుడు ప్రభుత్వం ఎందుకు ముందు పెట్టకూడదు?

అలాగే బోర్డు స్టాండింగ్ ఆర్డర్లప్రకారం 30 ఏళ్ళు కొకసారి సర్వే సెటిల్‌మెంటు జరగాలిగదా! ముప్పయి ఏళ్ళు దాటిపోయినా సెటిల్‌మెంటు జరగనిఊళ్లు ఎన్నో ఉన్నాయే! వాటిలో ఎందుకు సర్వేచేయించకూడదు?

వ్యక్తిగతంగా పట్టా వారీ సర్వేచేయించి, ప్రతి రైతుకూ ఒక 'ప్యాస్' పుస్తకం పెడితే గట్లదగ్గర తగాదా పడకుండానూ, శిస్తూ-దస్తూ దగ్గర పేచీలు రాకుండానూ ఎంతో ఉపయోగముంటుందని ప్రతిపాదన ఉన్నదిగదా! అందెందుకు అమలుజరపరు?

ఎన్నో ఏళ్ళనుంచి సర్వేముఖం ఎరక్కుండా దివాణంలా పడివున్న తెలంగాణాలోనూ, హైద్రాబాద్ - సికింద్రాబాద్ జంటనగరాల్లోనూ, నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రాంతంలోనూ సర్వే సెటిల్‌మెంటులు చేయించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదిగదా! కార్యరూపంలోకి ఎందుకు తీసుకురాకూడదు?

ప్రభుత్వం యీ ప్రతిపాదనలన్నిటినీ తొందరగా అమలుపరిస్తే సర్వేయర్ల ఉద్యోగాలకు, సర్వేసుఖం భంగం కలిగించనలసిన అగత్యంవుండదు.

కనుక, ఆంధ్ర ప్రభుత్వం ఇవన్నీ అమలుపర్చి సర్వేయర్లకిచ్చిన శ్రీముఖాలను ఉపసంహరించుకొంటుందనీ, వారి ఉద్యోగాలకు వెంటనే తగు భద్రత కల్పిస్తుందనీ ఆశిస్తున్నాం.

16 వ అఖిల భారత రైతు మహాసభ కార్యక్రమం

విజయవాడ, ఏప్రిల్ 15

అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ నండూరి ప్రసాదరావు గారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

తమిళనాడ్‌లోని మాయవరంలో జరగబోతున్న అఖిల భారత రైతు మహాసభలో క్రింది కార్యక్రమం ప్రకారం సమావేశాలు జరుగుతాయి:

ఏప్రిల్ 25 నుండి 28 వరకూ కేంద్ర కిసాన్ కౌన్సిలు సమావేశం, ఏప్రిల్ 29 నుండి మే 2 వరకూ ప్రతినిధుల మహాసభ, మే 3 బహిరంగసభ.

గత ఏడాదిలో జరిగిన కృషి, పోరాటాల గూర్చి సమీక్ష, భూ సంస్కరణలు, బంజరు భూముల పంపకం సమస్యలు, పన్నులభారం, పంచాయితీలు, సహకార సంస్థలు, పంటల ధరలు, వ్యవసాయాభివృద్ధి, అభివృద్ధి ప్రణాళికలు మున్నగు సమస్యలు చర్చకు రానున్నవి.

ఈమహాసభతో బాటుగా గ్రామీణ యువజనసభ, గ్రామీణ మహిళాసభ, వ్యవసాయ కార్మికుల సభ జరుగుతున్నాయి.

భారత విస్తీర్ణోద్యమానికు సంబంధించిన ప్రదర్శన, సోషలిస్టు దేశాలలో వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన ఫోటో ప్రదర్శనలూ, ఫిల్మ్ ప్రదర్శనలూ ఏర్పాటు చేయబడుతున్నవి.

ప్రతిదినమూ ప్రఖ్యాత ఆంధ్ర, తమిళ కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలుకూడా ఏర్పాటు చేయబడుతున్నవి.

మహాసభలో చర్చకు రానున్న విషయాలలోనూ, యువజన, మహిళా, కార్మిక సభలలోనూ ఆసక్తి వున్నవారు ప్రతినిధులు కాకపోయినా, ప్రత్యేక ప్రేక్షకులుగా రావచ్చును. వారు ఆయా సందర్భాలలో చర్చలలోనూ, సభలలోనూ పాల్గొనవచ్చును.

ప్రతినిధులు, ప్రత్యేక ప్రేక్షకులూ, భోజనాదికములకుగాను రు 8/- ఒ చెల్లించాలి.

మరా: 1. మద్రాసు నగరంలోని ఎగ్మూరు స్టేషనుండి ధనుష్కోటికి వెళ్ళే మార్గంలో: 174 వ మైలు లో మాయవరం జంక్షన్ వున్నది. మద్రాసు త్రివేండ్రం ఫ్యాసింజరులో రాత్రి 8-20 గంటలకు ఎగ్మూరులో బయలుదేరితే ఉదయం 5.30 గంటలకు మాయవరం చేరవచ్చును.

2. కేరళరాష్ట్రానికి పోదలచుకొన్నవారు మాయవరంనుండి నేరుగాపోయే ప్యాసెంజరులోగాని, లేక తిరుచిరపల్లి వెళ్లే అప్పటనుండి ఎక్స్‌ప్రెస్‌లోగాని తిరువనంతపురం వెళ్ళవచ్చును. ఎక్స్‌ప్రెస్‌చార్జీ సుమారు రు 14/- లు.

బొంబాయి ద్విభాషా రాష్ట్రాన్ని భాషా రాష్ట్రాలుగా విభజించే అవకాశం గలదని తాను భావించడంలేదని కేంద్రమంత్రి డాక్టర్ పంజాబురావు దేశముఖ్ అభిప్రాయం వెలబుచ్చారు.

భూసంస్కరణలపై ఆందోళన తీవ్రతరం చేయవలసిన అవసరం

ప్రదేశ్ రైతుసంఘ ప్రతినిధుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి నివేదికలోని అంశాలు

విజయవాడ, ఏప్రిల్ 15

భూములగరిష్ట పరిమితి బిల్లుపై సాక్ష్యాలు సేకరించడానికి సెలెక్టుకమిటీ రాష్ట్రంలో త్వరలో పర్యటించనున్నది. ఈ సందర్భంలో పెద్దఎత్తున ప్రజాసమీకరణ చేయాలని అవసరమైతే బిల్లు శాసనసభలో చర్చించబడే సమయానికి హైద్రాబాద్‌కు పెద్దయాత్ర జరిపేందుకు కూడా సన్నాహాలు చేయాలని ప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. విశ్వనాథరావు నేడిక్కడ ప్రదేశ్ రైతుసంఘ ప్రతినిధులసమావేశానికి సమర్పించిననివేదికలో తెలియజేశారు.

నేటి ఉదయం హనుమంతరాయ గ్రంథాలయంలో ప్రదేశ్ రైతు ప్రతినిధుల సమావేశం ప్రారంభమైంది. వివిధ జిల్లాలనుండి సుమారు 80 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

కార్యదర్శి తమ నివేదికలో ఇలా తెలియజేశారు:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తీసుకురాబోతున్న గరిష్ట పరిమితి బిల్లులో తెలంగాణాలోనున్న గరిష్ట పరిమితిని 3600/- కనీరాదాయంనుండి 5400/- లకు పెంచబోతున్నారని, దీనివల్ల రక్షిత కవులుదార్లు హక్కులకు భంగం కలుగవచ్చునని, ఈ విధంగా జరిగితే తెలంగాణా రైతాంగం పోరాటిక పోరాటం ఫలితంగా సాధించుకున్న హక్కులు సమీక్షం హరించుకుపోయే ప్రమాదము వున్నదని ఆందోళన భావించటం జరిగింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వము అంతరవరకు భూసమస్యలపైన (ఆంధ్ర కవులుదారీ చట్టము, ఈనాము సమస్య, లంకభూములసమస్య,బంజరు, లావణీ భూముల సమస్య) అవలంబిస్తూ వచ్చినప్రజావ్యతిరేకభూసమస్యవర్గాల అనుకూల వైఖరిని సమీక్షించుకొని, అడ్డగా ఆపూర్తిలేకుండా పోతున్న ఈవిధానాన్ని ఆపడం అవసరమని బలమైన ప్రజాభిప్రాయం లేనందువల్లనే ప్రభుత్వం అలా పోగల్గుతున్నదని భావించాము. ఈ కారణాలవల్లనే దేశ ప్రజలన్నిర్మాణానికి, ఆహారసమస్యా పరిష్కారానికి అత్యంత కీలకమైన భూసంస్కరణల సమస్యపై ప్రభుత్వం తన విధానాలను మార్చుకోకపోతే అవసరమయితే శాంతియుత సత్యాగ్రహానికి పూనుకోవాల్సి వుంటుందని వైరా మహాసభలో తీర్మానించాము.

గరిష్ట పరిమితిబిల్లు ప్రకటన

జూలై 16 న ప్రభుత్వం గరిష్ట కమతాల బిల్లును ప్రకటించింది. అసెంబ్లీలో ప్రవేశపెట్టి, అటు తరువాత పరిశీలనకై జాయింటు సెలక్టు కమిటీకి పంపింది. సెలక్టు కమిటీ ఏప్రియల్ 12 నుంచి పర్యటన కార్యక్రమాన్ని ప్రకటించింది. కాని రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారి ఆకస్మికమరణంవల్ల యీ కార్యక్రమం హాయిదా పడింది.

అంతకుముందే తెలిపినట్లుగా బిల్లులో గరిష్ట పరిమితి 5400/- నికరాదాయంగా నిర్ణయించబడింది. ఫలసాయంలో భాగం నికరాదాయంగా పరిగణించబడుతుంది. ఈ పరిమితి తెలంగాణా - ఆంధ్ర ప్రాంతాలకు రెంటికీ వర్తిస్తుంది. పథకాన్ని పేరుతో గరిష్ట పరిమితిలో మూడవవంతు మరకు అదనంగా భూస్వాములకు అనుమతించబడుతుంది. లోగడ జరిగిన ఆస్తిపంపకాలను బినామీట్రాన్సఫర్లను రద్దుచేసే అంశం లేకపోగా బిల్లు చట్టమైన తరువాత కూడా పంపకాలు, అమ్మకాలు మొదలగు అన్యాక్రాంతాలు యథేచ్ఛగా జరగడానికి బిల్లులో అవకాశమివ్వబడింది. ఈవిధంగా బిల్లు భూసంస్కరణల మూల లక్ష్యాన్నే ఎగరగొట్టే విధంగా పూర్తిగా అభివృద్ధినిరోధకంగా వుంది. పాతే తెలంగాణా ప్రాంతంలోని రక్షిత కవులుదార్లకు ఈనాడు చట్టంలోనున్న హక్కులు అలాగే ఉన్నాయి.

ఈ బిల్లు నిజమైన భూ సంస్కరణలను అభిలషిస్తున్న అభివృద్ధి కాముకులందరి తీవ్రఅసంతృప్తికి గురుఅయింది. తెలంగాణాలోని గరిష్ట పరిమితిని 5400/-లకు పెంచడాన్ని కాంగ్రెసు వారుకూడా ఖండించారు. తెలంగాణాలోని దినపత్రికలన్నీ బిల్లును విమర్శిస్తూ సంపాదకీయాలు వ్రాశాయి. భూదాన కార్యకర్తలు తమ తీవ్ర అసంతృప్తిని వెల్లడించారు" అని అన్నారు.

భూ సంస్కరణల వారోత్సవ సందర్భంలో లక్షలాది ప్రజలకు భూ సంస్కరణల సందేశం అందించబడింది అని వివరించి కార్యదర్శి ఇంకా ఇలాఅన్నారు.

"గరిష్ట పరిమితి బిల్లుపై పాత్యాంగీకరించడానికి సెలక్టు కమిటీ రాష్ట్రంలోని కొన్ని కేంద్రాలలో పర్యటిస్తుంది. ఈ సందర్భంలో పెట్టవత్తిన ప్రజాసమీకరణ చేయాల్సి వుంది. గ్రామ తాలూకా జిల్లా సంఘాల తీరవున, వ్యక్తుల తీరవున మహజర్లు ఇప్పించాలి. అవసరమయితే అసెంబ్లీలో బిల్లుపై చర్చ జరిగే సమయంలో ఈ బిల్లు చర్చించబడే సందర్భంలో హైద్రాబాదుకు పెద్ద యాత్రను నడపవలసి వుంటుంది. బిల్లు చట్టరూపంలో వచ్చేవరకూ ఉద్యమం తీవ్రతరంగా మార్పులు చేయాలని పట్టు విడుపులు లేకుండా నిరంతరాందోళన చేయాల్సి వుంది అని అన్నారు.

పిమ్మట వ్యవసాయ సంస్కరణలపై నాగపూర్ కాంగ్రెసు తీర్మానాలను గురించి ఇలా అన్నారు.

"నాగపూర్ కాంగ్రెసు తీర్మానం యెడల సత్వర వ్యవసాయాభివృద్ధిని, జాతీయాభివృద్ధిని కాంక్షించే అభివృద్ధి కాముకులందరూ సాధారణంగా తమ సంతోషాన్ని వెల్లడించారు. ముఖ్యంగా భవిష్యత్ గ్రామ నిర్మాణం, వ్యవసాయం సహకార పద్ధతులపైన పాగింపబడాలనీ భూకమతాలపై గరిష్ట పరిమితిని నిర్ణయిస్తూ అన్ని రాష్ట్రాలు ప్రభుత్వాలు యీ సంవత్సరాంతానికి శాసనాలు గానించాలని, 3 సంవత్సరాలలో దేశకుంటటా సేవాసహకార సంస్థలను నెలకొల్పే కార్యక్రమాన్ని పూర్తిచేయాలనీ తీర్మానాలలోఉన్న అంశాలు అభివృద్ధికరమైనవి కనుకలలో సందేహంలేదు. నాగపూరు కాంగ్రెసుతీర్మానంలోని సంస్కరణల ద్వారా వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని కోరేవారికి ఒక పెద్ద విజయం. భూ సంస్కరణలు వ్యతిరేకించుకున్న అభివృద్ధి నిరోధక భూస్వామ్య శక్తులకు పెద్ద పరాజయం. అయితే యీ తీర్మానం అమలులోనికి రైతుసంఘాల తరఫున కూడా పెద్ద యెత్తున ఆందోళన జరగాలి. భూమిని పంచాలి.

అయితే ఈ తీర్మానంలో అనేక ముఖ్య విషయాలు వదలివేయబడ్డాయి. మరికొన్ని అస్పష్టంగా వున్నాయి. మరికొన్ని హానికరంగానూ, ఆందోళనకు కారణమవుతున్నాయి. గరిష్ట పరిమితి ఎంతవుండాలనే విషయం ఈ తీర్మానంలో వదలివేయబడింది. చట్టాలలో బినామీ పంపకాలు, ట్రాన్స్‌ఫరులు మొదలగు వాటిని గురించి వుండవలసిన అంశాలను గురించి ఏమీ చెప్పలేదు. చట్టాలు వచ్చినతరువాత ఎంత కాలంలోగా అదనపు భూములు పంపకం జరగాలో తేదీ నిర్ణయించబడలేదు.

సహకార వ్యవసాయం

సహకార వ్యవసాయ సమస్యపై దేశకుంటటా బయలుదేరుతున్న వాదోపవాదాలను మనం జాగ్రత్తగా పరిశీలించి సహకార వ్యవసాయ విధానం ఎడల మన వైఖరినినిర్ణయించుకోవలసివుంది.

సహకార వ్యవసాయం అంటే నిర్బంధతీర్మానమనలో యెవరికీ అక్షేపణలేదు. వ్యవసాయంలో అభివృద్ధి తీసుకురావాలంటే ఇష్టాయిష్టాలు నాటి పురాతన పద్ధతులు, పనిముట్లు పనికిరావని, ఆధునాతన, పాంతేకి వ్యవసాయ పద్ధతులు అవలంబించటం అవసరమని, అందుకు సహకార వ్యవసాయ విధానం తప్పనిసరి అని అందరు అంగీకరిస్తున్నదే ఎప్పటికైనా సహకార వ్యవసాయ పద్ధతిని స్వీకరించక తప్పదు. సహకార వ్యవసాయ పద్ధతి ద్వారానే పేద, మధ్య తరగతి రైతాంగం తమ సాధన సంపత్తిని జయప్రదంగా సమీకరించి సరిగా వినియోగించ గల్గుతారు; ఆధునిక అభివృద్ధికరమైన వ్యవసాయ పద్ధతులను అనుసరించడానికి వారికి వీలుంటుంది. వైనాలోని నేటి వ్యవసాయాభివృద్ధి యీ విషయాన్నే రుజువు చేసింది.

అయితే సహకార వ్యవసాయం పూర్తిగా జయప్రదం కావడమనేది సత్వర భూసంస్కరణలతో అవసరమైన పరిస్థితి దున్నేవానికే భూమి లభించే విధంగా భూమిపునర్విభజన జరిగినట్లయితే సాధ్యమౌతుంది. కాని నాగపూరు కాంగ్రెసు తీర్మానం యీ వస్తు సత్యాన్ని పూర్తిగా గమనించినట్లు తోచదు. గ్రామాలకి మండలి బందిని పెట్టాలని తీర్మానం చూస్తోంది. గరిష్ట పరిమితికై ఒక చట్టాన్ని తీసుకురావడం, దాన్ని సక్రమంగా అమలులో పెట్టడం, అదనపు భూమిని భూమిలేని వ్యవసాయ కార్మికులకు, పేదరైతులకు పంచడం మున్నగు ప్రాథమిక చర్యలేమీ ముందు జరగకుండా నే సహకార వ్యవసాయ సమస్యను ముందుకు తెచ్చి, ఒక పెద్ద ఘట్టనను కాంగ్రెసు లేదీసింది. దీనిని సాకుగా తీసుకొని నాగపూరు కాంగ్రెసుతీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడిన తర్వాతగూడా ఆచార్య రంగా, చరణసింగు మున్నగు ప్రముఖులంతా సహకార వ్యవసాయాన్ని ఎదిరించడమనే పేరుతో భూసంస్కరణల వ్యతిరేక ఆందోళనను విస్తృతంగా నాగిస్తున్నారు. ప్రజలలో కలదర గోళం కలిగించి, ఆ ఉద్యమాన్ని పెడత్రోవన పట్టించడానికి చూస్తున్నారు అని నివేదికలో కార్యదర్శి తెలియజేశారు.

పిమ్మట బంజరు భూముల సమస్య, ప్రాజెక్టుల సమస్యలను ప్రస్తావించి అదనపు పన్నుల విధింపుపై ఇలా అన్నారు:

"రెండవ ప్రణాళికా కాలంలో వైతాంగంపై రాష్ట్ర ప్రభుత్వం విధించిన ప్రత్యక్ష పన్నులను గురించి వైరా రైతు మహాసభ నివేదికలో పేర్కొనటం జరిగింది. ఈ మధ్య కాలంలో ఆంధ్రప్రాంతములోని రిజిస్ట్రేషన్ ఫీజు చట్టం తెలంగాణాకు వర్తింపజేయబడింది. ఆంధ్ర ప్రాంతంలోని బస్సు ఛార్జీలను మైలుకు 5 పయాసైనలకు పెంచటం జరిగింది. కేంద్రప్రభుత్వం కూడ తిరిగి ఈ ఏడాది బడ్జెటులో ప్రజానీకం వాడే అనేక వస్తువులపై ఎక్సైజు పన్నులను విధించింది. అనంతరామన్ కమిటీ సూచనలను అమలు జరిపితే 60 లక్షల ఆదాయం పెరుగవచ్చునని ఇటీవలనే ముఖ్యమంత్రి తెలియజేశారు.

వరుసగా పెరుగుతూ పోతున్న ప్రభుత్వ, పరోక్ష పన్నులతో వైతాంగంలోనూ, ఇతర ప్రజానీకంలోనూ అసంతృప్తి ఎక్కువగావుంది. ఈ సమస్యపై కేంద్రీకరించి ఆందోళన చేయాలి.

ఆ పిమ్మట, ఆంధ్ర తెలంగాణాల చట్టాల సమైక్యం, సహకారోద్యమం, భూమిశిస్తు విచారణ సంఘం నివేదిక, ఆహారధాన్యాలలో టోకు వ్యాపారం నెలకొన్న సమస్యలపై ప్రభుత్వవైఖరిని విమర్శిస్తూ ఇలా అన్నారు:

నెట్టటోవ్యవస్థాపాంతులకు ధాన్యం వ్యాపారంపైన వున్న గుత్తాధిపత్యాన్ని తొలగించి యిప్పటి నుంచే ప్రభుత్వం ధాన్యపు వ్యాపారాన్ని స్వీకరిస్తే భవిష్యత్‌లో సేవా సహకార సంఘాలు ధాన్యపు వ్యాపారాన్ని జయప్రదంగా సాగించడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి. అందుచేత ముందుముందు సేవాసహకార సంఘాల ద్వారా ఆహారధాన్యాల వ్యాపారాన్ని పూర్తిగా సాగించాలని ఆశయాన్ని అందుకోటానికికూడా యిప్పటి నుండే ప్రభుత్వం ఆహార ధాన్యాలలో గుత్త వ్యాపారాన్ని సాగించడం ఎంతేని అవసరం.

ఇక మన రాష్ట్రప్రభుత్వం విషయం చూద్దామంటే ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం వశపరచుకోవాలన్న పథకాన్ని మన వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు మాత్ర ప్రాయంగా కూడ వ్యతిరేకిస్తూ వచ్చారు. కేంద్ర ప్రభుత్వపు నూతన పథకం ప్రకటింపబడక పూర్వం కేంద్రప్రభుత్వం వత్తిడి మీద ఆహారధాన్యాల వ్యాపారాన్ని లైసెన్సు పొందిన వర్తకులు మాత్రమే చేయాలన్న ఉత్తర్వును యిటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీచేసింది. కాని యింతవరకు రాష్ట్రంలోని కొరతప్రాంతాల అవసరాలతో సంగాని, దక్షిణ ఆహారమండలంలోని కొరత రాష్ట్రాలకు ఎగుమతి గావించేందుకు గాని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ధాన్యాన్ని గణనీయంగా సేకరించినట్లు కన్పించదు. రాష్ట్రంలో పలుప్రాంతాలలో పంటలుబాగా కమతుపరిస్థితులు ఏర్పడినప్పటికీ కమతుప్రాంతాలలో చాకడిపోల ద్వారా ఆహారధాన్యాన్ని వస్తలయిచేసే బాధ్యత వహించడానికి నిరాకరిస్తూంది. పాత ఉత్పత్తిదారుల ప్రయోజనాలను గట్టిగా సంరక్షించడానికి కంకణం కట్టుకుని వ్యవహరిస్తున్నట్లు ప్రవర్తిస్తున్న వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు యీయేడు పంట కళ్ళాలలో అమ్ముకొన్న రైతాంగానికి సక్రమమైన ధరను సంక్రమింపజేయటానికి ఏమైనా చర్యలు తీసుకొన్నారా అంటే అదీలేదు. ధాన్యానికి గరిష్ట ధరలను ప్రభుత్వం ప్రకటించిందే తప్ప యింతవరకు గిట్టుబాటు అయ్యేకనీసధరను నిర్ణయించడం గాని ఆ ధరకు మార్కెటులో రైతాంగం నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికిగాని ఏమేర్పాటు గావించలేదు. అందుచేత రాష్ట్ర ప్రభుత్వం ఆహారధాన్యాల వ్యాపారాన్ని పూర్తిగా సాగించాలన్న ఆశయాన్ని అందుకోటానికికూడా యిప్పటి నుండే ప్రభుత్వం ఆహార ధాన్యాలలో గుత్త వ్యాపారాన్ని సాగించడం ఎంతేని అవసరం.

కార్యదర్శి తన నివేదికను ముగిస్తూ రైతుసంఘ నిర్మాణాన్ని పటిష్టంచేసుకోవటానికి అవసరమైన సూచనలు చేశారు.

"సైన్యం ప్రసక్తిని రాజాజీ తీసుకొని రావడం సరికాదు"

మద్రాసు సభలో ప్రధాని నెహ్రూ విమర్శ

మద్రాసు, మార్చి 14

నేటి భారతప్రభుత్వ విధానాలు యిలాగే కొనసాగే పక్షంలో సైన్యం రంగంలో ప్రవేశించి అధికారాన్ని స్వీకరించవచ్చునని నిన్న రాజాజీ అన్న మాటలు ఏమాత్రం సముచితంగా లేవని నేడిక్కడ ప్రధాని నెహ్రూ మాట్లాడుతూ విమర్శించారు.

ప్రధాని నెహ్రూ నేడిక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ రాజాజీ నిన్న ఒక గోష్ఠిలో మితవాద పక్షం వెంటనే ఏర్పడాలంటూ చెప్పిన విషయాలపై వ్యాఖ్యానించారు.

"ప్రజలను తప్పుమార్గాలను పట్టించే విషయాలను చెప్పడం మంచిది కాదు. ఈవిషయమై నేనింతకంటే హెచ్చుగా చెప్పదలచలేదు" అని ఆయనన్నారు.

[మితవాదపక్షం కావాలంటూ నిన్న జరిగిన గోష్ఠిలో రాజాజీ అన్నమాటలివి: భారతప్రభుత్వం ఒకదానివెంట మరొకటివరుసగా తప్పులు చేసుకొంటూ పోతూనే వుంది. దానికి బ్రేక్ వేసి, పరిస్థితిని చక్కబరచేందుకు ఒక నూతన పార్టీని వెంటనే ఏర్పర్చకపోతే తప్పని సరిగా సైన్యం రంగంలోకి ప్రవేశించుతుంది. సైన్యం పరిస్థితిని మాత్రం చక్కబరచగలదు. అయితే అదిదేశాన్ని ప్రజాతంత్రయుతంగా పరిపాలించలేకపోవచ్చు.]

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో యిలా అన్నారు:

రాజాజీ ఇటీవల అడేపని గా వ్యాసాలు వ్రాస్తూ మనం అనుసరించుతున్న విధానాలపట్ల అసంతృప్తిని వెలిబుచ్చుతున్నారు. రాజాజీ ఏమి చెప్పినా దానిని జాగ్రత్తగాను గౌరవ భావంతోనూ పరిశీలించవలసిందే. గత ముప్పయి-నలభై సంవత్సరాల నుండి రాజాజీ నాకు తెలుసు. అనేక సందర్భాల్లో మేము విభేదించాం. కొన్నిసమయాల్లో తీవ్రంగా విభేదించాం కూడా. కాంగ్రెసు చరిత్రలో ఇలాంటి ఘటనలు అనేకం వున్నాయి. అయినప్పటికీ ఆయన చెప్పిన విషయాలను శ్రద్ధాభక్తితో పరిశీలించడం మాకు అలవాటు. వారు చెప్పిన విషయాలను అర్థం చేసుకోవడానికి మేము ప్రయత్నం చేసేవారం. ఇంక వాటిలో అంగీకరించలేనప్పుడు మాత్రమే విడిపోయాం.

ఈ విషయాలను గురించి ఆయనతో నేను వాదన చేయదలచలేదు. ఎందువల్లనంటే ఆయనంటే నాకు ఎంతో గౌరవం, ప్రేమ. అందువల్లనే రాజాజీలో బాదోపవాదాలకు దిగడం నాకు యిష్టం వుండదు. అదేమంటే, ఆయన ఏమి చెప్పినప్పటికీ దానిని గౌరవ భావంతో మేము పరిశీలించగలరని మాత్రం నేను ఆయనకు వాగ్దానం చేయగలను.

అయితే ధైర్యంచేసి వినయపూర్వకంగా రాజాజీకి ఒక్కమాట చెప్పదలచాను. అదేమంటే కొంచెం దయతో మా విధానాలను గురించి ఆలోచించమని.

మేము పొరపాట్లు చేయవచ్చు. ఆయనకున్నంత వివేకం మాకు లేకపోవచ్చు. మేము తప్పులు చేసివుండవచ్చుకూడా. అయితే మేము చిత్తశుద్ధికలవారం కాదని ఆయన భావించరని మాత్రం నేను ఆశించుకున్నాను.

ఆంధ్ర యూనివర్సిటీ పట్టభద్రుల జాబితా

హైద్రాబాద్, ఏప్రిల్ 14

ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్టర్డ్ గ్రాడ్యుయేట్ల రిజిస్టరు మే 1 వ తేదీనుండి జూన్ 30 వ తేదీతో ముగించబడుతుంది. రిజిస్టర్డ్ గ్రాడ్యుయేట్ల ప్రాథమిక జాబితా తయారుచేసి మే 1 వ తేదీ నాటికి విడుదల చేస్తారు. జాబితాలో తమ పేర్లను జేర్చగోరువారు, అభ్యంతరాలున్నవారు జూన్ 1 వ తేదీలోగా రిజిస్ట్రారుకు పంపించాలి.

కాంగ్రెసు - గణతంత్ర పరిషత్ కలయికవల్ల లాభపడేది అభివృద్ధి నిరోధకవర్గాలే

ఉత్కళ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ పట్నాయక్ హెచ్చరిక

కటక్, ఏప్రిల్ 14

ఒరిస్సాలో కాంగ్రెసు, గణతంత్ర పరిషత్ మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ చేస్తున్న ప్రయత్నాలు, రాష్ట్రంలో అభివృద్ధి నిరోధకశక్తులు బలపడేందుకే దారి తీస్తాయని ఉత్కళ రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ గురుచరణ పట్నాయక్ నేడిక్కడ నాల్గవ ఉత్కళ కమ్యూనిస్టు మహాసభను ప్రారంభిస్తూ హెచ్చరించారు.

మహాసభ ఏప్రిల్ 19 వ తేదీవరకూ జరుగుతుంది ఒరిస్సాలో కాంగ్రెసు గణతంత్ర పరిషత్ మిశ్రమమంత్రివర్గం కోసం జరుగుతున్న ప్రయత్నాలవల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితిని గూర్చి కూడా చర్చిస్తుంది.

కమ్యూనిస్టు నాయకులు, ఉత్కళ రైతుసంఘాధ్యక్షులూ ఐన శ్రీ సామూ చరణ్ మహాంతి దేండాను ఎత్తిచేస్తూ కాంగ్రెసు - గణతంత్ర పరిషత్ కూటమిపూర్వాశ్రమానసగనిస్తే, ఒరిస్సా ప్రజలకు చాల కష్టం సంభవిస్తుందన్నారు.

తుమ్మలపాలెం సభ

(1 వ పేజీ తరువాయి)

అని రాజేశ్వరరావుగారు అన్నారు

ఎంతో త్యాగాలకు ప్రజలు సిద్ధపడితేనేగాని ఏకోద్దిష్టమైన సామ్యవాదాన్ని చరిత్ర నిరూపిస్తున్నదని చెబుతూ, ప్రజలు కష్టతీవ్రతను భరించుకునేందుకై త్యాగాలకు సిద్ధంకావాలని రాజేశ్వరరావుగారు ఉద్బోధించారు. కేరళ మంత్రివర్గ విజయాలను వివరించి శ్రీ రాజేశ్వరరావుగారు ఇంకా ఇలా అన్నారు:

1945 లో కమ్యూనిస్టుపార్టీ బలం ఎంత? కాంగ్రెసు బలం ఎంత? ఆరోజున బ్రిటిష్ సామ్రాజ్యవాదుల అడుగులకు మడుగులొత్తిన వారంతా కాంగ్రెసులో చేరారు. అధికారాన్ని ఆ స్వార్థపరుల పరం చేయరాదని దేశ సంక్షేమానికి నిస్వార్థంగా పాటుపడ్డారు. ఆరోజున కమ్యూనిస్టు పార్టీ త్యాగం చేస్తే బట్టి అరణ్యవాసం చేయవలసి వచ్చింది. ఎందరో కమ్యూనిస్టులు ప్రాణాలు కోల్పోయారు అయినా కమ్యూనిస్టు పార్టీ దినదినాభివృద్ధి గాంచుతున్నది.

1955 లో కాంగ్రెసు కె. ఎల్ పి ప్రజా పార్టీలను కలుపుకొని పోట్లాడింది. అందరినీ కలుపుకుంటేనేగాని కళ్యాణకరం లేకపోయింది.

కేరళ ఒక్కదానిలోనే కాదు, 62 నాటికి ఇంకా అనేక రాష్ట్రాలలో కాంగ్రెసు అధికారంలో లేకుండా పోతుంది. ఈనాడు ఢిల్లీ మేయరు కాంగ్రెస్ కాదు. బొంబాయి, మద్రాసు నగరాల్లో కాంగ్రెస్ మైనారిటీ అయింది. 'మాది పెద్ద పార్టీ, మాదే పరిపాలనచేసే హక్కు' అన్న కాంగ్

కేరళప్రభుత్వంగురించిసామాన్య ప్రజలు ఏమనుకుంటున్నారు?

'ప్రపంచం' పత్రిక విలేఖరి అనుభవాలు

తిరువనంతపురం, ఏప్రిల్ 12

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడి ఈ నెల 5వ తేదీకి రెండు సంవత్సరాలైంది. ఈ ప్రభుత్వం గురించి కేరళలోని సామాన్య ప్రజలు ఏమనుకొంటున్నారో తెలియజేస్తూ స్వతంత్ర వారపత్రిక "ప్రపంచం" ఈ నెల 2వ తేదీ సంచికలో కొన్ని సమాధానాలు ప్రకటించింది. ఈ వారపత్రిక విలేఖరి కేరళలోని వివిధ తరగతుల ప్రజలను కలుసుకొని వారి అభిప్రాయాలను పొందుపరుస్తూ ఒక వ్యాసం వ్రాశాడు. అందులో ఇలావుంది.

"నేను మొట్టమొదట ఒక గృహిణిని ఈ ప్రశ్న అడిగినాను. జీవితంలోని ఒడుదుడుకులన్నింటినీ ఎక్కువగా అనుభవించేది గృహిణులేగనుక పురుషుల కంటె వారికే ఎక్కువ సాధక బాధకాలు తెలుసు. ఆమె యిలా సమాధానం చెప్పింది:

"నేను ఒక రజకస్త్రీని. నా భర్త నేను బట్టలతోటే జీవిస్తూ ఉంటాము. బట్టకు మాకు 0-1-6 యిస్తారు. ఇదిలో 4 దడ నుండి యిస్తూన్న రేటు. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవడంకలన, కమ్యూనిస్టు ప్రభుత్వం రావడంవలన ఈ రేటు పెరగనూలేదు, తరగనూలేదు. అందుచేత మాకు కల్గిన ఫలితం ఏమీలేదు.

"అయితే మా అమ్మాయికి మాత్రం ఒక లాభం కల్గింది. మాకు ఒక అమ్మాయి, అబ్బాయి ఉన్నారు. ఇద్దరూ స్కూలుకు వెళుతున్నారు. అమ్మాయి పెద్దది. దానిని స్కూలు ఫైనల్ వరకైనా చదివించాలని మా ఆయన ఆశ. రోజూ మేము వీళ్ళ చదువుకని రెండణాలుకూడా పెడతాము. ఒకోపూట తిండి మానియైనా దానికి జీతం కడుతున్నాము. కాని యిరువు రెండు సంవత్సరాలుగా మాపిల్లదానికి జీతం కట్టనక్కరలేకుండా పోయింది. పైగా బట్టలు, పుస్తకాలు కొనుక్కోడానికి స్టైపెండ్ కూడా యిస్తారు. నిజంగా మాకు ఎంతో బరువుతీసినట్టయింది. ప్రభుత్వంలో ఉన్నది ఎవరైనప్పటికీ దీనిని మేము కాదనలేము.

"మా చిన్న బాబు ఇప్పుడు మధ్యాహ్నం ఏప్రిల్ ఎండలో ఐదు నుండి ఏడు గంటికి ఇంటికి రానక్కరలేదు. మధ్యాహ్న భోజనం - గంజి అయితే నేమి, స్కూలులోనే పెడుతున్నారు ఇది మాకు కల్గిన రెండో పెద్ద లాభం.

ఇంకో లాభం కూడా కలిగింది. మాకు యింటిమీద ఋణం ఉంది. ఆ ఋణానికి నేను యింటిని వదులుకోవాల్సివస్తుందే మోనని భయపడ్డాము. మా మామగారు జబ్బుపడటం వలన ఈ ఋణం చేయవలసి వచ్చింది. ఇప్పుడు మేము ఈ ఋణాన్నంతనూ ఒక్కసారి చెల్లించ నవసరం లేకుండా పోయింది వాయిదాల మీద మేము చెల్లించవచ్చు. ఋణం చెల్లించ లేమనే అధైర్యం పోయింది."

బీడీ కార్మికుడు

ఆ తరువాత నేను ఒక బీడీ కార్మికుని కలుసుకున్నాను. ఇతని పేరు అబూ. కార్మికులు తమంత తాము స్థాపించుకొన్న సహకార బీడీ ఫ్యాక్టరీలో పని చేస్తున్నాడు. దీనికి ప్రభుత్వం సహాయం చేసింది. దీనికి కాంగ్రెస్ కమ్యూనిస్టు పరిపాలన గురించి ఇల్లా చెప్పాడు:

"బీడీ ఫ్యాక్టరీ స్థాపించి ప్రభుత్వం మంచిపని చేసింది. ఈ ఫ్యాక్టరీలో నాకు పని భాగ్యం గా దొరుకుతున్నది. బీడీ కార్మికునిగా నే నేను జీవితం ఆరంభించాను. వెయ్యి బీడీలకు పూర్వం 0-6-0 యిచ్చేవారు. ఇప్పుడు 1-14-0 యిస్తున్నారు. బీడీలకు కనుక ఇంకొంచెం విస్తృతంగా మార్కెట్ ఉంటే ఈ పరిశ్రమ విస్తరించగలదు. ప్రభుత్వం ఈ విషయంలో కూడా సహాయం చేయాలి."

ప్రాథమికోపాధ్యాయులు

ఆ తరువాత ఇద్దరు ఉపాధ్యాయులను కలుసుకున్నాను. అందులో ఒకరు హయ్యర్ గ్రేడ్, మరొకరు లోయర్ గ్రేడ్ ఉపాధ్యాయులు.

సమానమైన పనికి సమాన వేతనం ఉండాలని గత 34 సంవత్సరాలుగా వీరు కోరుతున్నారు. చివరకు కమ్యూనిస్టు ప్రభుత్వహయాములో ఈ కోర్కె నెరవేరదని వీరు చెప్పారు. పైవేట్ మేనేజిమెంటు క్రింద గల ప్రాథమికోపాధ్యాయునికి 40-1-48 మాత్రమే వేతనం యిస్తూ వచ్చారు. కాని అదే అర్హతలుగల బోర్డు ఉపాధ్యాయునికి 45-3-90 యిస్తున్నారు.

ఇప్పు డీ విచక్షణ పోయింది. అందరు ప్రాథమికోపాధ్యాయులకు యిప్పుడు రు 40-4-120 యిస్తున్నారు.

విద్యాచట్టం నిజంగా ఉపాధ్యాయుల హక్కుల ప్రణాళిక అని చెప్పవచ్చు. ఈనాడు ఉపాధ్యాయులు నేనూ తమ జీతాలు అందుకుంటున్నారు. ఇంతక్రితం ఉపాధ్యాయులకు జీతాలు ముడితే ముట్టేవి, లేకపోతే లేదు. ఇదంతా ఇప్పుడు గతించిన చరిత్ర. తిరువాన్కూర్ - కొచ్చిన్‌లో ప్రయివేటు మేనేజిమెంటు క్రింద ఉపాధ్యాయులకలి మలబార్ ఉద్యోగులుకూడా రాజీయాల్లో పాల్గొనవచ్చు. ప్రయివేటు స్కూళ్లన్నింటినీ ప్రభుత్వమే తీసుకోవాలని మీరు కోరుతున్నారు.

స్లీడరు గుమాస్తా

స్లీడరు గుమాస్తాలు కోర్టులపైన, దావాలపైన ఆధారపడతారు. అందుచేత వారి జీవితం అంత సుఖంగా ఉండదు. ఒక స్లీడరు గుమాస్తా యిలా అన్నాడు:

"ఇప్పుడు కోర్టులకు ఎక్కువ లాభం లేదు. భూస్వాముల పూర్వం కాలు దార్లకు వ్యతిరేకంగా కోర్టులకు ఎక్కేవారు. ఇప్పుడు సామాన్య రైతులు భూములను వదిలిపెట్టిపోవనవసరంలేదు. ఋణ నివారణచట్టం అమలులోకి వచ్చింది. ఋణాలను వాయిదాలమీదనే వసూలు చేసుకోవాలి. అందుచేత రైతాంగానికి ఈ ఋణాలను చెల్లించడం ఎంతో పెద్దపనికాదు. పైగాయిప్పుడు చేపఖళ్ళ నిషేధచట్టం ఉంది. వీటన్నిటి వలన కోర్టుతగవులు తగ్గిపోయాయి.

కొందరికి లాభం చేకూరితే మరి కొందరికి నష్టం కల్గింది. ఇందులో వగచి ప్రయోజనం ఏమిటి? సామాన్య ప్రజలకు జరిగిన ఈ లాభాల నన్నింటిని ప్రస్తుత ప్రభుత్వం చేకూర్చింది. ఈ ప్రభుత్వం చెడ్డపనులను చేపటి చేయలేదు."

ఒక గ్రామీణ గ్రంథాలయంలో

ఒక జాతీయ విస్తరణ కేంద్రంలోని గ్రంథాలయాన్ని సందర్శించాను. ఇందులో ఒక కళా సాంస్కృతిక శాఖ కూడా వుంది. "ప్రభుత్వం మాకు ఏమీ హానిచేయలేదు. చేస్తే మాకు ఏమైనా సహాయం మాత్రం చేసిందని" గ్రంథాలయ కార్యదర్శు అన్నారు. తమకు కొంత గ్రాంటు యివ్వాలని ఈ గ్రంథాలయంవారు ప్రభుత్వాన్ని కొలది సంవత్సరాలుగా కోరుతూ వచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం మాత్రమే ఆటువంటి గ్రాంటు యిచ్చింది. గత సంవత్సరం ఈ లైబ్రరికి రు. 200 గ్రాంటు యిచ్చారు. దానితో ఈ గ్రంథాలయానికి నూతన విశ్వాసం ఏర్పడింది."

పీచుకార్మికులు

ఖోజికోడ్‌లోని పీచుఫ్యాక్టరీ స్త్రీ కార్మికులతో సంభాషించాను. అందులో ముదుసలులు, పడుచువారు కూడా ఉన్నారు. వారందరూ ఎంతో ఆనందాన్ని వ్యక్తంచేశారు. ప్రస్తుత మంత్రివర్గంలో ఉన్న అనేకమందికి రహస్యమన్నలు తెలుసునని ఒక ముదుసలి కార్మిక స్త్రీ అన్నది. ఇంతక్రితం తిరుకొచ్చిలో ఉన్న కనీస వేతనాలను ఇప్పుడు మలబారుకు కూడా వర్తింపచేశారు. ఇంతక్రితం ఒకహండ్రెడ్ వెయిట్ కూరగల పీచు తయారుచేస్తే రు 1-14-0 యిచ్చేవారు. ఇప్పుడు 2.36 యిస్తున్నారు. ఇంతక్రితం ప్రసూతి అలవెన్సు క్రింద రు 24 ఇచ్చేవారు. ఇప్పుడు రు. 74 యిస్తున్నారు.

అన్నిటికంటె ముఖ్య విషయం ఇప్పుడు మేస్త్రీలచే తిట్లూ, బాధలూ తప్పాయి. దోపిడీ తప్పింది. నిరంకుశత్వం తప్పింది. మా కష్టసుఖాలను ప్రభుత్వానికి చెప్పడానికి మాకు ట్రేడ్ యూనియన్ సంస్థ ఉంది. మేము చెప్పేదాన్ని అర్థం చేసుకొని, తగు న్యాయం చేసే, ప్రభుత్వం పైన ఉంది. ఈ మాటలను ఆ ముసలమ్మ ఎంతో గర్వంతో చెప్పింది.

ఫీల్డు లేబరు సొసైటీల సభలు

రాజోలు, ఏప్రిల్ 18

గోదావరి లంక భూములను సాగు చేసే ఫీల్డులేబరు సొసైటీల సభలు, ఆయా తాలూకాలలో క్రిందిరీతిగా జరుగుతాయని తూర్పు గోదావరిజిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ గంజి నాగేశ్వర రావు యం. యల్. ఏ., శ్రీ భూపతి నారాయణమూర్తిగార్లు తెలియజేస్తున్నారు:

రాజోలు తాలూకా సభ రాజోలు పట్టణంలో యీ నెల 17వ తేదీన, కొత్తపేట తాలూకా సభ- కొత్తపేట పట్టణంలో 18వ తేదీన, అమలాపురం తాలూకాసభ తొగ్గరమాడి కొరాటవారి లంకలో 19వ తేదీన, రామచంద్రపురం కాకినాడ తాలూకాల సభ 20వ తేదీన కోటిపల్లి హరిజనపేటలోను జరుగుతాయి. ఆయా తాలూకాలకు చెందిన సొసైటీలవారు ఆయా తాలూకా సభలకు తప్పక హాజరు కావాలి.

కడప ఆర్.టి.టి.సు బదిలీ చేయాలి

ముఖ్యమంత్రికి మోటారు కార్మికుల మెమోరాండం

కడప, ఏప్రిల్ 11

కడప రీజనల్ ట్రాన్సుపోర్టు ఆఫీసరుగారిని బదిలీ చెయ్యాలని కడపజిల్లా మోటారు కార్మికులు ముఖ్యమంత్రికి ఒక మెమోరాండం పంపుకొన్నారు.

వారిలా వేర్కొన్నారు:

లైసెన్సుమీద చెక్ చేయడానికి ఆర్. టి. ఓ. గారు కాళ్ళిపడుకు డ్రైవర్లను కండక్టర్లను చాల నీచముగా తిట్టడము, కొట్టడము అలవాటైంది. రసీదులుకూడా ఇవ్వకుండా లైసెన్సులు లాక్కుపోవడం తన ఆఫీసుచుట్టూ త్రిప్పుకోటం జరుగుతూంది.

రెన్యూవల్‌కు, ట్రయిల్ ఆర్డర్‌కు గాను మోటారు డ్రైవర్లు, కండక్టర్లు పంపుకొన్న లైసెన్సులు యిదివరకు 7, 8 రోజులలో తిరిగి వస్తూంటే, యిప్పుడు 4, 5 నెలలు గడచినాకూడా ఆఫీసునుండి రావటంలేదు.

మోటారు బండ్ల ఇన్‌స్పెక్టరుదగ్గర ట్రయిల్ మాపి ప్యాసైనా, డ్రైవర్లకు బాడ్జీలు వెంటనియ్యక అవసరంగా డ్రైవర్లను ఆఫీసుచు రమ్మని, అమర్యాదగా మాట్లాడడం, లేనిపోని ప్రశ్నలు వేసి తిట్టడం చేస్తున్నారు.

నన్‌స్టాప్‌మన్ లైసెన్సు అయిపోయిన కండక్టర్లు లైసెన్సులు వెంటనే పంపక నెలల పర్యంతము ఆఫీసులో వుంచుకోవటంవల్ల లైసెన్సు ప్రాణాధారముగా వున్న వర్కర్లు పస్తులతో అలమటించిపోతున్నారు.

'సిమెంటు కంపెనీ మేనేజిమెంటు చర్య అక్రమం'

శాసనసభా ప్రతిపక్షనాయకుని ప్రకటన

నడికుడి, ఏప్రిల్ 18

ఆంధ్రాసిమెంటు కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్ బ్రాంచి నడికుడి మైన్సు సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 12 తేదీన ఉదయం జరిగింది. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభా ప్రతిపక్షనాయకులు శ్రీ రాని నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ ఆంధ్రా సిమెంటుకంపెనీ మేనేజిమెంటువారు దేశఅవసరాలకు, ప్రాజెక్టులకు, భవనాలకు సరిపోవు సిమెంటు ఉత్పత్తి కాని ఈ దేశంలో పనివారలను తొలగించుట చాలా అన్యాయమనీ, తీసివేసిన పనివారలను అందరినీ తిరిగి పనిలో పెట్టించాలని అన్నారు.

ఈనెల 7వ తేదీనుండి బ్యాచీలవారిగా నిరాహారదీక్షను కొనసాగించుచున్న సత్యాగ్రహులను సాయంత్రం శ్రీ రాని నారాయణ రెడ్డిగారు, శ్రీ వేములపల్లి శ్రీకృష్ణగారు పరామర్శించారు.

కావలి తాలూకా రైతు మహాసభ

కావలి, ఏప్రిల్ 14

నెల్లూరుజిల్లా కావలి తాలూకారైతు సంఘ కార్యకర్తల సమావేశం కావలిలో 14వ తేదీన శ్రీ యార్లగడ్డ నాగయ్యగారి అధ్యక్షతను జరిగింది.

తాలూకా రైతుమహాసభను మేనెల ఆఖరువారంలో చాదరిపాలెంలో జరపాలని నిర్ణయించారు.

భీమవరంలోహోమియో పశువైద్య పరిశోధన కేంద్రం

భీమవరం, ఏప్రిల్ 11

పశువైద్య పరిశోధనలో సుప్రసిద్ధ హోమియో పశువైద్యులు శ్రీ కొనంశెట్టి వెంకట్రావుగారు భీమవరంలో హోమియో పశువైద్య కేంద్రమును స్థాపించుచున్నట్లు ఒక ప్రకటన చేశారు.

మంచినీటి సౌకర్యం లేక

పెదలంక ప్రాంతంలో వలసలు

వెంటనే లారీల ద్వారా నీరు అందించాలని కైకలూరు తాలూకా రైతుమహాసభ విజ్ఞప్తి

కైకలూరు, ఏప్రిల్ 15

పెదలంక ప్రాంతంలో మంచినీటి సౌకర్యం లేక ప్రజలు కలవపోతున్నారని, అందువల్ల లారీలద్వారా ప్రజలకు మంచినీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా రైతుమహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభ కైకలపట్నంలో జరిగింది. 21 గ్రామాల నుంచి 50 మంది ప్రతినిధులు హాజరైనారు. శ్రీ మండవ వెంకట నరసయ్యగారు అధ్యక్షతవహించారు. తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కొల్లి సూర్యనారాయణగారు నివేదిక సమర్పించారు.

తర్వాత యీ దిగువ తీర్మానాలు చేశారు.

కాంపుడ్రైరు, దమ్మిడీడ్రైనులను మరమ్మతులు చేయాలి. మోటారు కాల్వలు వెడల్పుచేయాలి. మండవల్లి జిల్లాలో రైతుసంఘానికి ప్రాతినిధ్యం యివ్వాలి. హైస్కూలు విద్యార్థులకు బస్సుచార్జీలు తగ్గించాలి. బంజరు భూములు పేదలకుపంచి పట్టాలివ్వాలి. పెన్షనీలు తగ్గించాలి. కరణంగారి సాగుచేస్తున్న వారి చేతిలోనున్న భూమిని 407 జి. ఓ. ప్రకారం లాగి పేదలకుండా 2½ యెకరాలు చొప్పుననే ఉంచి గ్రాత్తగా సాగుదార్లకు ఒక్కయకరం చొప్పున యివ్వాలి.

ఎస్.ఎస్.ఎల్.సి. మార్చి పరీక్షలో సోషల్ స్టడీస్ పేపర్లు విద్యార్థులు స్థాయికి మించినట్లుగా నున్నందున విద్యార్థులకు మార్కులు వేయడంలో ఔదార్యం చూపాలి. ధాన్యం ధరల్లో ఒడుదుడుకులు లేకుండా స్థిరపరచాలి.

కైకలూరునుండి ఏలూరు రోడ్డు చేయడానికి ఆటంకంగా ఉన్న చిన్న ఎద్దగాడి, పెదఎద్దగాదులకు వంతెనలు వెంటనే ఏర్పాటుచేయాలి.

పొగాకు ఉత్పత్తిదారు బస్సులను వెంటనే జాతీయం చేయాలి. ఆకీపీడు వరకు రూటు పెంచాలి.

ఎరువులు సరియైన ధరలకు రైతులు కందించాలి. మురుగుకాల్వ మరమ్మత్తులకు పెన్సులు అదనంగా వేయడం అన్యాయం. పంట, మురుగు కాల్వల త్రవ్వకపు ఎస్టిమేట్ల వివరాలను రైతాంగానికి బహిరంగ పరచాలి.

నూతన సంవత్సరానికి పదముగ్గురితో కార్యవర్గానికి ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ మండవ వెంకట నరసయ్య, ఉపాధ్యక్షులు శ్రీ పైదు కంగరాజు, కార్యదర్శి శ్రీ కొల్లి సూర్యనారాయణ, సహాయకార్యదర్శి శ్రీ పొలమరు నాగేశ్వరరావు మరో 9 మంది సభ్యులు, రాష్ట్రకి శ్రీ మండవ వెంకట నరసయ్య గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. ప్రతినిధుల సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను కార్యదర్శి వివరించారు. అనంతరం శ్రీ కెల్లంకి సర్వేశ్వరరావు (ఎం.ఎల్.ఏ)గారు కైకాంగ సభ్యులపై ఉపన్యసించారు.

ఆయన తన ప్రసంగంలో ఇలా అన్నారు:

"ఈ తాలూకా పంట చేటికి వెనుక ఉండుటవల్ల నుంపు నీరు, పంట నీరు ఒకేసారి వచ్చి ప్రతి ఏటా పంటలు పోవడంవల్ల, కృష్ణా రెన్యులేటరు కొరకు ఎంతో ఆందోళన చేశాము. రెన్యులేటరు పూర్తి అయినా నట్టుగుమాత్రం పూర్తి చేయలేదు. అదేమంటే ఉక్కు లేదంటారు. ఉన్న ఉక్కు బ్లాకుమార్కెటుకు ప్రభుత్వం ఏమీ అవదు. మనవద్ద గోళ్ళు డగొట్టిన పన్నులు వసూలు చేస్తోంది. కాని ఆ ధనాన్ని ఎన్నో విధాలుగా దుర్వ్యయం చేస్తోంది. అందుచే ఆ భర్తువై అజమాయిషీ రైతాంగానికి వుండాలి. కెడం ప్రాజెక్టు వగైరా ఎన్నో పడిపోయినాయి. ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం పోతోంది.

కేరళ చూడండి. 50 వేల మంది ప్రజలు తమంత తాముగా పూనుకొని 5 లక్షల రూపాయల విలువగల పనులు చేసి ప్రభుత్వంపై విశ్వాసాన్ని చూపారు. మన ప్రభుత్వమైనా నీటి తీరువా, మెట్టభర్తు, సర్‌చార్జీ, టెలర్ మెంటు టాక్సు, వగైరా పెంచడమే గాని ప్రజాపోషణం చూడడం లేదు."

అనంతరం కైకలూరువారు "పల్లెపడుచు" నాటకం ప్రదర్శించారు.

వాడచీపురుపల్లిలో అగ్నిప్రమాదం

దేవరపాలెం, ఏప్రిల్ 10

అనకాపల్లి తాలూకా వాడచీపురుపల్లి గ్రామము ఈనెల 2వ తేదీన అగ్నిప్రమాదానికిగురైంది. 288 ఇండ్లు ఆహుతి అయిపోయినవి. ఇందు ప్రత్యేకమైగా అరిచీద చేనేతపారిశ్రామికులు, కొట్టిబట్టీలు, తమ చేతిపరిశ్రమ పరికరములు తమవున్న యాబత్తు తిమబండారములు సర్వస్వం కోల్పోయారు. 7 బస్తాల ధాన్యం కాలిపోయింది. సుమారు 50 వేల రూపాయలు విలువగల ఆస్తి నష్టమయినట్లుగా అంచనా.

లేఖలు

అల్లూరు లోన్ అండ్ సేల్సు సొసైటి

మహాశయా,

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, అల్లూరు కో-ఆపరేటివ్ లోన్ అండ్ సేల్సు సొసైటీని అల్లూరు రూరలు బ్యాంకు స్థాపించిన తరువాత రెండు సంవత్సరాల క్రిందట రద్దుచేశారు. ఈ సొసైటీలో అల్లూరు, కొడవలూరు ఫిర్కాలలో 1,000 మంది మెంబర్లు కలరు ఉన్నారు. వీరి పేరు ధనం వసూలు చేసి, రు 9000 వరకు స్టేటు బ్యాంకులో కట్టియున్నారు. మెంబర్లకు పైపేర్లు పాసు యివ్వమని సంవత్సరము క్రిందటనే ఆర్డరులు వేసియున్నారు. అప్పటినుంచి యింత వరకు మెంబర్లు స్వయంగా పోయి అడిగినా అర్జీలు పెట్టుకొన్నా ఇవ్వక నిర్లక్ష్యము చేస్తున్నారు.

ఈ విషయములో ఆంధ్ర ప్రదేశ్ రిజిస్ట్రారువారు కలుగచేసుకొని మాకు రావలసిన పేర్లను తిరిగి యిప్పించవలసినదిగా కోరుచున్నాను.

ఏలూరు దశరథరామయ్య,
కోవూరు తాలూకా రైతుసంఘ కార్యదర్శి.

హిందీ ట్రైనింగ్ దుస్థితి

దక్షిణ భారత హిందీప్రచారసభ వారు "ప్రవీణ" పాలురు ఖండములుగా ఏర్పరచి హిందీటీచర్లకు ట్రైనింగ్ యిచ్చుచున్నారు. ఈ ఖండములకు గాను మేనెలనుండి ఏప్రిల్ వరకు శిక్షణ పొందెదరు. ఈ ట్రైనింగ్ స్కూళ్ళలో ఆగస్టులో మూడు ఖండములకు, ఫిబ్రవరిలో మూడుఖండములకు పరీక్షలో కూర్చొనుటకు శిక్షణ యిచ్చెదరు. అనగా ఫిబ్రవరి నెలాఖరునకు "ప్రవీణ" కోర్సు పూర్తి అయినట్లే. మార్చి 15 నుండి "ప్రచారక్" హిందీలో అసలు ట్రైనింగ్‌కు కోర్సు చెప్పెదరు. ఏప్రిల్‌లో "ప్రచారక్" పరీక్షలు జరుగును. అనగా ఒక నెలరోజులు మీద ఉపాధ్యాయ శిక్షణ పొందుచున్నారు. ఈ నెలరోజులోజు ట్రైనింగ్ కోర్సు చదువుటకు సమయం బొత్తిగా చాలటలేదు. నోట్సులు బట్టీ చేయుటమే వీరి పని. ఈ ట్రైనింగ్ పొందువారు అయిదు "మాడల్ క్లాసులు" చెప్పెదరు. అప్పటికి వీరు పూర్తిగా అనుభవమును పొందినవారన్నమాట! సెకండరీగ్రేడ్, హైయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయులు సహజము నలుబది మోడల్ క్లాసులు చెప్పినను అనుభవము చిక్కుటలేదు. అట్టివారి అయిదు క్లాసులు చెప్పేవారిని గురించి వేరుగా చెప్పనక్కర లేదు. వీరికి ప్రాక్టికల్‌గా ట్రైనింగ్ అసలే లేదు. కనీసం సంవత్సరం పొందవలసిన ప్రచారక్ "ట్రైనింగ్" ఒక్కనెలలో పొందుతున్నారంటే వీరు హైస్కూళ్ళలో బోధించుటకు తగుదురా?

ఈ ట్రైనింగ్ స్కూళ్ళకు తనిఖీ చేయుటకు ఒక స్పెషల్ ఆఫీసరును కూడా నియమించినారు. వారి దృష్టికి ఈ లోపములు వచ్చినచో యుండును.

కాని వారు ప్రభుత్వ దృష్టికి తెచ్చియుండలేదు. ఇన్ని లోపములుగల ఈ "ప్రచారక్" ట్రైనింగ్‌ను సరియగు క్రమముసందుంచి, ట్రైనింగ్ పొందు సమయమును పెంచి తగు సవరణలు ప్రభుత్వంవారు వెంటనే చేయుదురని ఆశించుచున్నాను.

మారేమండ హనుమంతరావు,
"హిందీపండిట్", రేపాలి.

సేవింగ్స్ సర్టిఫికెట్లు కొంటామంటే అడ్డదారులు

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉద్యోగుల సంఘంవారు తమ సంఘ నిధులనుండి 12 సంవత్సరాల నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు రూ 500/-ల కిమ్మత్తుగలవి కొనాలని తీర్మానించుకొని, పోస్టల్ అధికారులకు వ్రాశారు. దానిపై విశాఖపట్నం పోస్టు మాస్టర్ ఆ సంఘం వారికి "యూనివర్సిటీ అధికారులు యిచ్చిన సర్టిఫికెట్టు, యే చట్టంక్రింద గుర్తింపబడిందో అదివరయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గారి చేత దయచేసి పత్రాలన్నీ సరియైన సక్రమాన్ని సమోదు చేయించి ఒక పుస్తకం పంపిస్తే సర్టిఫికెట్టు యివ్వడం గురించి చర్య తీసుకోబడుతుం"దని వ్రాశారు.

సంఘం గుర్తింపు అనేది యజమాని, కార్మికుల మధ్యవుండే సంబంధానికి చిహ్నం తప్ప, సేవింగ్స్ సర్టిఫికెట్లు అమ్మడానికి దాని అవసరమేమిటో అర్థంకాక విస్తుపోతున్నారు. ఇటువంటి నిబంధనాపరచే సమాధానాల వల్ల, చిన్న పెంతాల ఉద్యమాన్ని ప్రభుత్వం యెలా జయప్రదం చేయగలదో అనూహ్యంగావుంది.

యం. భద్రమూర్తిశర్మ,
విశాఖపట్నం.

మునిసిపాలిటీల్లో విపరీతమైన యింటి పన్నులు

ఇటీవల మున్సిపాలిటీ పీఠాలలోని ఇళ్ళపై పన్నులు విపరీతంగా పెంచేశారు. 20 నుండి 35 శాతం వరకు, ఇంకా గ్రుడ్డిలెక్కలు కట్టి 40 శాతం వరకూ సంవత్సరాదాయం మునిసిపాలిటీవారు తీసుకుంటున్నారన్నమాట. ఇంత దారుణం మరే దేశంలో నూ వుండబోదు.

నికరాదాయంలో మూడవవంతు పన్ను, మరొక మూడవవంతు యింటి మరమ్మత్తులకుపోగా, మిగిలిన ఆదాయమెంత అన్న విషయం గమనించారా? ఇంత మోయలేనిభారాన్ని మధ్యతరగతి ప్రజలు నెత్తిమీద నెత్తి, వారిని కూలద్రోయడమే ప్రభుత్వ ఆశయమా? ఆ యింటి యజమానులు యీ భారాన్ని అద్దెకున్న వాళ్ళ నెత్తిమీదవేయక తప్పుతుందా?

ఇక మునిసిపాలిటీలవారు ప్రజలకు కల్పించే సౌకర్యాలు చూసి మరిచిపోవాలా? నగర పారిశుద్ధ్యత, డ్రయినేజి, రోడ్లు వగైరాలలో మన మునిసిపాలిటీలు పాయభాలాలుగా వాసికెక్కాయి. కంట్రాక్టర్ల జేబులు మాత్రం బాగా నిండుతున్నాయి. ఎక్కడ చూసినా పెంటకుప్పలు, దోమలు, పస్తే వాసనాలం కాలాలు లోతు మురికినీరు లేని మ్యునిసిపాలిటీ ఆంధ్రలో ఒకటైనా చూపించగలరా! ఈ సౌభాగ్యానికేనా యింతింత పన్నులు! ఇప్పటికైనా ప్రభుత్వం యీ భారంచలేని పన్నులభారాన్ని తగ్గించి ప్రజలను బ్రతికనివ్వాలి.

ఇట్లు
ఒక పీడిత గృహయజమాని
రాజమండ్రి

కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక మహాసభ సన్నాహాలు

నూజివీడు, ఏప్రిల్ 14

కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక మహాసభ గన్నవరం తాలూకా కానుమోలు గ్రామంలో జరపాలని జిల్లా కార్యవర్గం నిర్ణయించింది. ఆ నిర్ణయం ప్రకారం ఒక ఆహ్వాన సంఘం ఏర్పడి పని చేస్తోంది.

అప్పారావుపేట, దంటగుంట, కానుమోలు, ఆకుమోలు, చిరివాడ, బాపులపాడు, పెరికీడు వంటి పెండ్లైన గ్రామాలలో యిప్పటికి 4 బస్తాల 15 మానికలు బియ్యం బాగ్దానం చేశారు. 1 బస్తా 15 మానికలు బియ్యం కనూలై నాయి. అలాగే రు. 515 బాగ్దానం చేయించారు. రు. 100 లు వసూలు చేశారు. 20వ తేదీ నాటికి మొత్తం వసూళ్ళు పూర్తి చెయ్యాలని తీర్మానించారు.

రోడ్డు రవాణా కార్మికులలో చీలికలు కల్పిస్తున్న మంత్రులు

ప్రదేశ్ మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్సు ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల నిరసన

విజయవాడ, ఏప్రిల్ 15

రోడ్డురవాణా కార్మికులలో మంత్రులు చీలికలు కల్పించి, పోటీ సంఘాలు పెట్టడాన్ని నిరసిస్తూ ప్రదేశ్ మోటార్ ట్రాన్స్‌పోర్టు వర్కర్సు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణగారు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు:

"ప్రభుత్వ రోడ్ రవాణాలో అనేక సంవత్సరాలుగా కార్మికుల హక్కులకొరకు అనేక పోరాటాలు జరిపి చాలా విజయాలు సాధించడం ద్వారా, మొత్తం 5000 మంది కార్మికుల విశ్వాసాన్ని చూరగొనడమే కాకుండా, మేనేజిమెంటుచే గుర్తింపబడి చాలా వ్యవస్థీకృతంగా వ్యవహరించే కార్మికసంఘంగా పేరుబడ్డ ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ పని చేస్తోంది.

ఈ పరిస్థితి నేడు అధికారంలో వున్న కాంగ్రెస్ మంత్రులకు వారి అమయాయులకు చికాకు కల్గిస్తోంది. అందువల్ల ప్రభుత్వ రవాణాలోగల సుమారు 20, 25 మంది స్వార్థపరులను చేరదీసి, జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యాన ఒక సంఘాన్ని పోటీగా యేర్పరచి, కార్మికులలో చీలిక తేవడానికి, తద్వారా కార్మికులహక్కులపై దెబ్బకొట్టడానికి ప్రభుత్వం పూనుకొన్నది. దీనికి ముఖ్యమంత్రి పూనుకొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఒక పరిశ్రమలో ఒకే యూనియన్ ఉండాలని చెప్పే వాదనకు వ్యతిరేకంగా సంజీవరెడ్డిగారే స్వయంగా చొరవ తీసుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రవాణాలో కార్మికుల చేత, మేనేజిమెంటు చేత అసహ్యించుకోబడుతున్న కొద్దిమంది అభివృద్ధి నిరోధకులు, స్వార్థపరులతో పోటీ సంఘాలను ప్రోత్సహిస్తున్నారు.

సంజీవరెడ్డిగారి ప్రభుత్వం నేడు అవలంబిస్తున్న ఈవిధాన ఫలితంగానే, ప్రభుత్వ పరిశ్రమలస్వీస్‌లలో లంచగొండితనం విపరీతం పెరిగిపోతున్నది. ఈ విధానాన్ని ఆధారంగా చేసుకునే ప్రభుత్వ రవాణాలో క్రింది ఉద్యోగస్థులు లంచాలు తీసుకొని, కొత్త రూట్లు తీసుకుంటున్న సందర్భాలలో ప్రభుత్వం తీసుకుంటున్న రూట్లకు సంబంధంలేని వారిని కిరాయి చేయడం అసలు రూట్లలో పనిచేసే వారిని కాదనడం జరుగుతోంది.

ముఖ్యంగా విజయవాడ డిపోలో కొత్తవారిని కాంట్రాక్టు పనివారుగా నుండు నియమించి, వారిని భాయం చేయడానికి పూనుకున్నారు. అలాగే లోగడనుండి కండక్టర్లుగా పని చేస్తూ అర్హతలు గలవారిని ప్రభుత్వం రూట్లు తీసుకున్న కంపెనీలలో పనిచేస్తూన్న వారిలో అర్హతలుగలవారిని విడిచిపెట్టి, అర్హతలు కూడా లేని యితరులను సుమారుస్థాయిలో కూడా రిక్రూట్ చేయించడం జరిగింది.

ఈ విధంగా మేనేజిమెంటుకు అనుకూలంగా వుండేవారిని, లంచాలిచ్చేవారిని రిక్రూట్‌చేసి యిట్టివారితో జాతీయ ట్రేడ్ యూనియన్ నిర్మించాలని పూనుకొనే విధానాలు పరిశ్రమలనే నాశనం చేస్తాయి. 16వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్సులో యజమానులు క

తెలంగాణా పంచాయితీ ఎన్నికలు

ఆదిలాబాద్ జిల్లా కమ్యూనిస్టు సమితి ప్రణాళిక

త్వరలోనే తెలంగాణా అంతటా గ్రామ పంచాయితీల ఎన్నికలు జరగనున్నవి. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన 11 సంవత్సరాల తరువాత తెలంగాణా గ్రామసీమలలో ప్రజలచే ఎన్నుకోబడిన పంచాయితీలు ఏర్పడుతున్నవి. ఇంతకు పూర్వం కొన్ని గ్రామాలలో మాత్రమే ఈ పంచాయితీలున్నాయి. కాని అవి ఏర్పడేటానికి నామినేటెడ్ పద్ధతి ఇంకా అమల్లో వుంది. పైగా వాటికి చాలా పరిమితమైన అధికారాలిచ్చారు. దీనికల్ల అవి పని చేయలేని పరిస్థితులలో వుండిపోయినవి. ఉన్న పరిమితుల్లోనైనా పనిచేయాలంటే పై అధికారుల అవినీతి, లంచగొండి విధానమువల్ల ఆచరణలో అనేక అవరోధాలు కలుగుచున్నవి. చాలా చోట్ల అవి గ్రామపెత్తందార్లకు జేబు సంస్థలుగా పని చేస్తున్నాయి. కాని ఇప్పుడు నూతన చట్టం ప్రకారము గ్రామాలన్నిటికి పంచాయితీలక్రింద కి తీసుకవస్తున్నారు. నామినేటెడ్ పద్ధతిని పూర్తిగా తొలిగించారు. పంచాయితీలకు మునుపటికన్నా విస్తృతమైన అధికారాలు, నూతన ఆర్థిక వనరులు కలుగజేశారు. ఈ విధముగా గ్రామ పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు నిర్మించుకున్నారు. ఐతే వీటిని వయోజన ఓటింగుద్వారా ప్రత్యక్షంగా ఎన్నుకునే బదులు, పరోక్షంగా ఎన్నుకొని అధికారపార్టీకి అండగా వుంచుకోవాలని ప్రభుత్వం చూస్తూవుంది.

పూర్వపు సాంప్రదాయాలు, ఆచారాలకు సంబంధించిన మంచి విషయాలను; నూతన పరిస్థితులు అవసరాలకు సమన్వయంచేసి గ్రామజీవితంలో ఐక్యతకు ప్రజాస్వామ్యానికి పునాదులు వేయడానికి ప్రజావ్యతిరేకుల నిరంకుశత్వాన్ని ఎదుర్కోడానికి, గ్రామ పంచాయితీలను ఆయుధాలుగా ఉపయోగించవలసి వుంది.

గ్రామాభ్యుదయం

రెండవ ప్రణాళికలో గ్రామవికాసానికై అనేక కార్యక్రమాలు సూచించారు. ఆయా గ్రామాల ప్రత్యేక పరిస్థితులదృష్ట్యా ఈ నిర్మాణ కార్యక్రమాలను గ్రామపంచాయితీలు తీసుకొని పూర్తిచేయవలసివుంది.

ఇంతేకాక, దేవాలయాలు, ధర్మసత్రాలు [illegible] మసీదులను గూడ అవసరం.

గ్రామ నిర్మాణ కార్యకలాపాలకు ఒక ప్లానుప్రకారం పూర్తిచేయడానికి ప్రభుత్వం జాతీయ విస్తరణ కేంద్రాలను, డెవలప్‌మెంట్ బ్లాకులను ఏర్పరచింది. ఈ పనులకు ఆయా గ్రామ ప్రజా మూడేళ్ళ పథకం క్రమబద్ధము, లేదా డబ్బు సహాయము చేయాలనే. చట్టపరిధి ప్రవేశపెట్టింది. గ్రామ పంచాయితీలద్వారా డబ్బు లేదు కాబట్టి, గ్రామ ప్రతినిధులకు గుత్త ఇక్కడదము ద్వారా బాటిని కొనసేర్చటానికి కృషిచేసింది. రెండవది ఉత్పత్తికి సంబంధించిన పనులకు ప్రాధాన్యత ఇచ్చేబదులు బావుల, కమ్యూనిటీ హాళ్ళు, రోడ్లు, కాలువలు, మెయిలను బాటిని ప్రాధాన్యతలో తీసుకుంది. ఈ పనుల వలన ప్రజలకు కొంత మేలు కల్గింది. కాని ఎక్కువడబ్బు దుర్వ్యయము చేయబడింది.

గ్రామ ప్రతినిధులైన ఎలాంటి నియంత్రణ లేకుండిన వారు ఏదో విధంగా పనులు పూర్తిచేశారు. ప్రభుత్వోద్యోగులకు కొంత డబ్బు ముట్టజెప్పి తమ జేబులలో కొంత వేసుకున్నారు. దీని పర్యవసానంగా అనేక గ్రామాల్లో కట్టిన పాఠశాలల భవనాలు పనికిరాకుండా పోయినవి. రోడ్లు పూర్తిగా చెడిపోయినవి. రెండవది జాతీయ విస్తరణ కేంద్రాలకు, బ్లాకులకు కేటాయించిన డబ్బులో అత్యధిక భాగము నిల్వబండికి పెట్రోలుకు మాత్రమే సరిపోతూంది. నిర్మాణ కార్యకలాపాలలో ఉన్నతోద్యోగుల అవినీతి, లంచగొండితనానికి అంతు లేకుండా పోయింది.

ఈ పనులను గురించి గ్రామ పంచాయితీలకు ఏలాంటి సంబంధములేనందున అని ఏమీ చేయలేకపోయినవి. ప్రతి సంవత్సరము ఇండ్ల పన్నులు, తదితర అనేక చిల్లర పన్నులు వసూలుచేయడం వల్ల గ్రామ పంచాయితీలకు కొన్ని చోట్ల కేవలం పన్నులు వసూలుచేసే సాధనాలుగా వున్నాయి.

ఉత్పత్తికి సంబంధించిన పనులకు ప్రాధాన్యత ఇవ్వనందున ప్రజల ఆర్థిక స్తోమత పెరుగలేదు. అందువలన గ్రామ పనుల నిర్మాణమునకై ప్రజలు ఉత్సాహంగా ముందుకు రావటంలేదు.

జిల్లాకమ్యూనిస్టు సమితి జాతీయ విస్తరణ కార్యకలాపాలలో పాల్గొంటూనే, పైన పేర్కొన్న లోపాలను తొలగించటానికి కృషి చేస్తుంది.

స్కూళ్ళు, రోడ్లతోపాటు చిన్న ప్రాజెక్టులు, బావులు, సహకార వ్యవసాయంవంటి ఉత్పత్తి కార్యక్రమాలకు ప్రాధాన్యత నిస్తుంది.

జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం

గ్రామపంచాయితీల ద్వారా జిల్లా కమ్యూనిస్టుపార్టీ ఈ క్రింది కార్యక్రమాన్ని అమలు పర్చటానికి కృషి చేస్తుంది.

ప్రజాస్వామికానికి పరిపాలనా యంత్రానికి పంచాయితీలు పునాదులు. వీటిద్వారా ప్రజాస్వామికాన్ని దృఢపర్చటానికి, గ్రామవికాసం, జాతీయ వికాస నిర్మాణ కార్యక్రమాలలో ప్రజాసహకారాన్ని లభింపజేయటానికి, చట్టరీత్యా సంక్రమించిన అధికారాలను పూర్తిగా వినియోగించటానికి ఆర్థిక వనరులను పూర్తిగా ఉపయోగించుతూ పనులను పూర్తి జేయటానికి కృషి సల్పుతుంది.

పంచాయితీ సమితులను, జిల్లా పరిషత్తులను వయోజన ఓటింగు పద్ధతిపై ప్రత్యక్ష ఎన్నికలద్వారా నిర్మించాలని పోరాడుతుంది. గ్రామ ఐక్యత విచ్ఛిన్నము గాకుండ చూస్తుంది. స్వార్థం కొరకు జరిగే వ్యక్తిగత తగాదాలను, గ్రామ గ్రూపులమధ్య కలహాలను అంతమొందించుతుంది.

సహకారసంస్థల ప్రజాసమీకరణ, ఐక్యకార్యాచరణద్వారా గ్రామాల్లో సమిష్టిజీవితాన్ని పెంపొందింపచేస్తుంది.

ప్రస్తుతము జాతీయ విస్తరణ కేంద్రాలు, సి.డి. బ్లాకులద్వారా సాగుతున్న అవినీతి, దుబారా ఖర్చులను అంతమొందించుతుంది. పనులపై సరియైన పర్యవేక్షణ వుంచుతూ పాంకేతిక పొంపాట్లు లేకుండా అని దీర్ఘకాలము నిల్చివుండేటట్లు చూస్తుంది.

పైఆఫీసులనుండి గ్రామ పంచాయితీ కార్యాలయాలకు ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రాంతీయ భాషలలోనే జరిగేలా కృషిచేస్తుంది.

వ్యవసాయం

ప్రభుత్వ భూములు, సీలింగుపై బడిన భూములను, భూమిలేని బీదలకు పంచి, సహకార పద్ధతులపై వ్యవసాయాన్ని అభివృద్ధిపర్చటానికి కృషి చేస్తుంది.

గ్రామాలకు సమీపములో వున్న అడవుల పర్యవేక్షణను తన స్వాధీనములో తీసుకొని, ఇంధనము వ్యవసాయ పనిముట్లకు, వంటకు ఉపయోగపడే కట్టెలను అడవిధముగా గడ్డిని, ప్రజలకు చౌకగా అందజేస్తుంది. ఇలారెడాల్లు, ఫారెస్టు అధికారుల ఫారెస్టు బంజర్లు మొదలగు సమస్యల విషయంలో పెద్దే ఆటంకాలను తొలగించటానికి కృషి చేస్తుంది. అడవులలోయుండేసాగులాయకుడియ భూములను అధిక ఆహారోత్పత్తి క్రిందికి తీసుకరావడానికి ప్రయత్నిస్తుంది.

ఆదిలాబాద్‌జిల్లా (పశ్చిమ మండలం)లో గుట్టలు, అడువులనుండి ప్రవహించే వరదలకు ఆనకట్టలుకట్టి కిడర్ వాయర్లను నిర్మించి కాలువలక్రింద తరి సేద్యం చేయటానికి అనేక అవకాశాలున్నవి. ఈ అవకాశాలన్నింటిని ఉపయోగించుకోటానికి చెరువులు, మత్తళ్ళు కట్టటానికి, మరమ్మతు చేయించటానికి కృషి చేస్తుంది.

చర్మపరిశ్రమ

గ్రామాల్లో హరిజనుల చర్మవృత్తి దెబ్బతిని పోయింది. చర్మ సహకార సంఘాలను ఏర్పర్చి వాటికి ఆర్థికంగా సహాయము ఇప్పించి, చర్మ పరిశ్రమను అభివృద్ధి పర్చటానికి కృషిచేస్తుంది.

భాది, చేనేత, బీడి, ఇటుక, సర్కీలాయి, ఫర్నీచరు మొదలగు చిన్న పరిశ్రమలను అభివృద్ధిపర్చడానికి ప్రయత్నిస్తుంది.

వడ్ల, కమ్మరి, కుమ్మరి, మేదర మొదలగు వేతి వృత్తులకు ఆర్థిక సహాయం ద్వారా ప్రోత్సాహం ఇస్తుంది.

గ్రామాలలో బోమ్మాలు, మంత్రసానుల పదుపాయాలు కల్గిస్తుంది. ప్రతి తాలూకా కేంద్రంలో ఒక ప్రసూతి గృహాన్ని ఏర్పరుస్తుంది.

పెద్దగ్రామాలలో లైటింగుకు వ్యవసాయానికి, విద్యుచ్ఛక్తికొరకు కృషి చేస్తుంది.

రోడ్లు, మురికికాలువలు, సోకీపిట్సు, కాంపోస్టుపిట్సు, బావులు, వీధులు చక్కపర్చటం మొదలగు పనులు చేస్తుంది. తాలూకా కేంద్రంనుండి ఫీర్కా (హల్కా) కేంద్రాలకు రోడ్లను, ఎల్వట్సులను నిర్మించుతుంది.

ప్రాథమిక పాఠశాలను గ్రామపంచాయితీల ఆధ్వర్యాన నడుపుతుంది.

గ్రామాభివృద్ధి ప్రణాళికను సిద్ధపర్చి దానిని పూర్తిచేయటానికి శ్రద్ధవహిస్తుంది.

గ్రామ ప్రతినిధులకుగాని, గుత్తదార్లకుగాని గుత్తయిచ్చేపద్ధతిని అంతమొందించి లేబర్ కంట్రాక్టు సొసైటీలద్వారా పనులు చేయించటానికి పూనుకుంటుంది.

ఒకక్రమపద్ధతి న్యాయమార్గాలపైన పన్నులు వేస్తుంది. భూమిశిస్తు, అడవి మరియు అబ్కారి ఆదాయాలనుండి 40 నుండి 50 శాతం వరకు గ్రామ పంచాయితీల స్వాధీనం చేయటానికి ఆందోళన జరుపుంది. గుడిసెలపై, పన్నువేసేపద్ధతి తొలగించబడుతుంది.

చేతి వృత్తులు, వృత్తి పన్ను నుండి మినహాయించ బడతాయి.

ఆదిలాబాద్‌జిల్లా(పశ్చిమ మండలం) ఆర్థికరీత్యా చాల వెనుకబడివుంది. జాతీయ వికాస కార్యక్రమాలకు మొత్తం ఖర్చులలో మూడవవంతు క్రమదానం లేదా, డబ్బు రూపేణ ప్రజలు వెల్లించడం సాధ్యపడదు. అందుకు ఈ ప్రాంతంలో 15 శాతంవాటాతీసుకొని పనులు పూర్తి చేయవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతుంది. దాన్ని ఆచరణలో పెట్టడానికి కృషి చేస్తుంది.

ప్రజలకు విజ్ఞప్తి

ఆదిలాబాద్‌జిల్లా(పశ్చిమ మండలం) కమ్యూనిస్టుసమితి ఈ కార్యక్రమాన్ని గ్రామ పంచాయితీలు, మరియు పంచాయితీ సమితులద్వారా అమలు పర్చుతుంది. దీనిద్వారా గ్రామ ఐక్యతను దృఢపర్చుతుంది. గ్రామాల్లో సమిష్టి జీవితాన్ని పెంపొందింపజేస్తూ గ్రామాభివృద్ధిని సాధించటానికి కృషి చేస్తుంది. ఈ కార్యక్రమాన్ని నెరవేర్చటానికి కమ్యూనిస్టుపార్టీ సభ్యులతో పాటు, గ్రామ వికాసాన్ని, ప్రజా శ్రేయస్సును కోరే నిజాయితీపరులందరిని ఐక్యపర్చటానికి సర్వవిధాలా ప్రయత్నిస్తుంది. గ్రామ పంచాయితీ ఎన్నికలలో, ఈ కార్యక్రమాన్ని అంగీకరించువారందరిని బలపర్చుతుంది.

ప్రజల ఆర్థిక, రాజకీయ హక్కుల కొరకు వారి సుఖ సంపదల కొరకు, కమ్యూనిస్టుపార్టీ నిర్విరామంగా పోరాడుతూ వచ్చింది. ఇంతకు పూర్వము మునిసిపాలిటీలు, గ్రామ పంచాయితీల ద్వారా అది ప్రజలకు అమూల్యమైన సేవచేసింది. ఎన్నో పౌరకార్యాలు కల్గజేసింది. ఆదిలాబాద్ మునిసిపాలిటీ ద్వారా కమ్యూనిస్టుపార్టీ నెరవేర్చిన పనుల గురించి కాంగ్రెసు అనుచరులతో సహా అన్నివర్గాలప్రజలు మెచ్చుకొంటున్నారు. ఆ మునిసిపాల్టీని రద్దుచేయించటానికి కొంతమంది చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైపోయినవి. ప్లానింగ్ డెవలప్‌మెంట్ బ్లాక్ కమిటీలలో కమ్యూనిస్టు సభ్యులు చాల అల్పసంఖ్యలో వున్నప్పటికి ఉన్నతాధికారుల లంచగొండితనం, దుబారాఖర్చులకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతూ వచ్చారు. ప్రజలపై ప్రభుత్వంవారు హద్దుపద్దు లేకుండా పన్నులభారాన్ని పెంచుతూంటేదాన్ని తీవ్రంగా ఖండించారు. దీని ఫలితంగా కొన్ని సందర్భాలలో ప్రభుత్వ ఉద్యోగులు తమ ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోవాల్సి వచ్చింది.

ఆదిలాబాద్ జిల్లా కమ్యూనిస్టు సమితి ప్రజలపై పూర్తివిశ్వాసముంచి పంచాయితీ ఎన్నికల రంగంలో ప్రవేశించుతూంది. ప్రజలు కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించటానికి అమూల్యమైన తమ ఓటు హక్కును ఉపయోగించాలని నమ్మతున్నది.

పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ కొత్త ఎత్తుగడ

కమ్యూనిస్టు ప్రముఖులచేత నిర్బంధంగా రాజీనామాలు పెట్టించాలని యత్నం

నూర్యాపేట, ఏప్రిల్ 13

కమ్యూనిస్టు ప్రముఖులచేత నిర్బంధంగా పార్టీకి రాజీనామాలు పెట్టించి, తద్వారా ప్రజలలో అలజడి కలిగించాలని కొందరు కాంగ్రెస్ వాదులు, భూస్వాములు ప్రయత్నిస్తున్నారు. త్వరలో జరుగనున్న పంచాయితీ ఎన్నికలను దృష్టిలో వుంచుకొని వారు ఇలాంటి దుష్టకార్యాలకు దిగుతున్నారు.

నల్లగొండ జిల్లా మూర్యాపేట తాలూకా కమ్యూనిస్టు కౌన్సిల్ సభ్యుడు, వెంపటి గ్రామ పంచాయితీ సభ్యుడు అయిన శ్రీ టి. బలవంతయ్యగారు పార్టీకి రాజీనామా ఇచ్చారని ఈ ప్రాంతంలో దుష్ప్రచారం ప్రారంభించారు.

ఈ సందర్భంలో శ్రీ బలవంతయ్యగారు ఒక ప్రకటన చేశారు. అందులో ఇలా వుంది:

"ఏప్రిల్ 11 వ తేదీన మా గ్రామ దొర ఇంద్రసేనారెడ్డి ఇటీవల కాంగ్రెసు బురఖా తగిలించుకున్న గానుగ బండమూల రాంరెడ్డి, నల్లుచిన నర్సింహారెడ్డి మొదలగువారు నా మేనమామ ద్వారా మోసంతో వీలీపించి నూర్యాపేటకు నన్ను తీసుకొనివెళ్ళారు. అక్కడ నాకు అనేకగతాల, అశలు చూపించి రాజీనామా ఇమ్మని నిర్బంధించారు. అవసరమైన గూండా చర్యలకు ఒడిగట్టే విధంగా కన్పించింది. తాలూకా కాంగ్రెసు నాయకుడైన కర్మ ఇంటిలో ఈ పని జరిగింది. వీరి వారి నుండి నేను 12 వ తేదీ మధ్యాహ్నం బయటపడ్డాను.

పంచాయితీ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్‌వారు ప్రారంభించిన కొత్త ఎత్తుగడ ఇది. దీనికి ప్రజానీకం మోసపోకూడదని మనవి చేస్తున్నాను."

తణుకు

శ్రీ నిడదవోలు వెంకటరామయ్య మెమోరియల్ బాస్కెట్ బాల్ ఆటల పోటీలు యీ సంవత్సరం తణుకులో మే నెల ఆఖరు వారంలో జరుపబడతాయి.

స్థానిక టీములకు సుమారు రు 400 లు విజేతలకు కోలింగుకప్పు, రన్నర్సుకు విడివిడిగా రు 80 లు విలువగల కప్పులు ఇవ్వబడతాయి.

బంజరుభూములపై పెనాల్టీలు తగ్గించి, పట్టాలు ఇవ్వాలి

నూజివీడు తాలూకా బంజరు సాగుదార్ల మహాసభ తీర్మానం

నూజివీడు, ఏప్రిల్ 14

బంజరు భూములపై అధిక పెనాల్టీలు తగ్గించి, పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న ఇక్కడ నూజివీడు తాలూకా బంజరు సాగుదార్ల మహాసభలో తీర్మానించారు.

తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ ఉప్పులేటి ప్రసాదరావుగారు సభకు అధ్యక్షతవహించారు.

తాలూకాలో 38 గ్రామాలనుండి 450 మంది ప్రతినిధులు మహాసభకు వచ్చారు.

కృష్ణాజిల్లా రైతునాయకులు, సైదరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు మహాసభను ప్రారంభించారు. ప్రభుత్వం లోగడ బంజరు భూములు వ్యవసాయ కార్మికులకు పేద రైతులకు పంచాలని తీర్మానించినా, యింతవరకు సక్రమంగా బంజర్లు పంచకపోగా సాగు చేస్తున్నవాన్ని కూడా తొలగించ ప్రయత్నించుతోంది. అధికారులోత్పత్తి చెయ్యాలని ప్రభుత్వం ఒక ప్రక్క చెబుతూ చెమటోడ్చి పండించుచున్న బంజరుసాగుదార్లను తొలగించ బూనుకోవటం యేమిన్యాయమో ఆలోచించమని ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. సాగుదార్లు బలమైన ఉద్యమాన్ని స్థాపించుకొని బంజర్లను సాధించాలి. సాగుచేస్తున్న వారెవరూ గూడా భూములనుండి తొలగరాదు. అందుకు మీరంతా పట్టుదలతో పనిచెయ్యాలని విజ్ఞప్తిచేశారు.

తరువాత తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి దాసరి నాగభూషణరావుగారు మాట్లాడారు.

మహాసభలో ఈ క్రింది తీర్మానాలు ఆమోదింపబడ్డాయి.

నూజివీడు తాలూకాలో వేలాది యకరాల బంజరుభూమిని వ్యవసాయ కార్మికులు, పేదరైతులు సాగుచేస్తున్నారు. ఇది జమీందారీ ప్రాంతం కావటంవల్ల భూమి లెక్కలు సరిగా లేనందువల్ల 20 సంవత్సరాలనుండి సాగుచేస్తున్న (నజరాకా కట్టిన రైతులు) భూమికి యింతవరకు పట్టాలు మంజూరు చేయకపోగా అధిక పెనాల్టీలు విధిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం అధిక పెనాల్టీలు తగ్గించి సాగుదార్లకు సహాయపడాలి.

ఫారెస్టు సరిహద్దు బంజర్లు, తదితర బంజర్లు కొన్ని గ్రామాలలో భూస్వాములు బినామీ ఫారంక్రింద సాగు చేస్తున్నారు. అలాంటివారిని తొలగించి వ్యవసాయ కార్మికులకు, పేదరైతులకు ఆ భూమిని పంపకం చేయాలి.

వెంటనే సాగుదార్లందరికీ పట్టాలు మంజూరు చెయ్యాలని, అధిక పెనాల్టీలు తగ్గించాలని ఈ మహాసభ నూజివీడు తాలూకా జమాబందీ ఆఫీసరును, సెటిల్‌మెంటు ఆఫీసరును ప్రభుత్వాన్ని కోరుతున్నది.

కొమ్ము, ఈతచువ్వ బుట్టలు, తట్టలు అమ్మకానికి కొడవలికి 6 రూపాయల చొప్పున పన్ను వసూలు చేస్తున్నారు. అలాంటి పన్ను రద్దుచెయ్యాలి.

ఊరేగింపు

మహాసభ అనంతరం 500 మందితో నూజివీడు పట్టణంలో ఊరేగింపు జరిగింది. తరువాత జమాబందీ ఆఫీసరుగారిని కలుసుకొని శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారి నాయకత్వాన తీర్మానాన్ని వివరించారు. జమాబందీ ఆఫీసరు సమాధానం చెబుతూ జూలై 1 వ తేదీనాటికి సర్వే సెటిల్‌మెంటు పూర్తిఅవుతుందనీ, అనంతరం పట్టాల విషయం ఆలోచించబడుతుందనీ, పెనాల్టీల విషయంలో ఆయాగ్రామాల నుండి సాగుదార్లు పిటీషన్ పెట్టినట్లయితే పరిస్థితులనుబట్టి ఆలోచించుతానని తెలియజేశారు. ఈ విషయాన్ని తిరిగి శ్రీ దాసరి నాగభూషణరావుగారు ప్రతినిధులకు తెలియజేశారు.

దీని ఫలితంగా దిగవల్లి జమాబందీ ఆఫీసులో జరిగింది. సుమారు రెండు వందల రూపాయల పెనాల్టీ తగ్గించబడింది. అలాగే నూజివీడులో కూడా పెనాల్టీలు తగ్గించబడ్డాయి. జమాబందీ ఈనెల 28 వ తేదీవరకు జరుగుతుంది.

పట్టాలు సాధించుకోవటానికి వరకు ఈ క్రిందివాటిలో బంజరు సాగుదార్ల సంఘ కమిటీని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ ఉప్పులేటి ప్రసాదరావు, కార్యదర్శి: శ్రీ చలసాని జగన్నాథరావు, ఉపాధ్యక్షులు: శ్రీగోగినేని వెంకటాద్రి, శ్రీ ఎ. యస్. ఆర్. కృష్ణ, సహాయ కార్యదర్శులు: శ్రీ బొడ్డు దేవసుందరం, శ్రీ దేవరపల్లి శ్రీనివాసరావు, ఆయా గ్రామాలనుండి 28 మందితో వర్కింగు కమిటీని ఎన్నుకొన్నారు.

వరంగల్ జిల్లా యువజన సదస్సు

వరంగల్, ఏప్రిల్ 12

వరంగల్ జిల్లా యువజన సదస్సు లూకాపేట వరంగల్ లో ప్రముఖ పత్రికా రచయిత శ్రీ పాములపర్తి సదాశివరావుగారి అధ్యక్షతను జరిగింది. వరంగల్ పట్టణం, ముల్గు, నర్సంపేట, జఫ్ఫాం, వరంగల్, మానుకోట తాలూకాలనుండి 33 గ్రామ ప్రతినిధులు హాజరయ్యారు.

పట్టణ కార్మిక నాయకులు శ్రీ టి. యల్. నరసింహారావుగారు యువజన పతాకాన్ని ఆవిష్కరించారు.

ప్రతినిధులు, ఆంధ్ర ప్రదేశ్ యువజన సమాఖ్య నిబంధనావళి, కార్యవిధాన ప్రకటనలను చర్చించి ఆమోదించారు.

తదనంతరం 19 మందితో జిల్లా తాత్కాలిక కమిటీ యెన్నుకోబడింది. శ్రీ డి. హరి(అధ్యక్షులు), ముల్కాగోవిందు(కార్యదర్శి), శ్రీ బి చెన్నయ్య (కోశాధికారి).

మే 15 వరకు సభ్యత్వం చేర్పించి, మే చివరివారంలో వరంగల్‌లో జిల్లామహాసభ జరపాలని నిర్ణయించారు.

వరంగల్ జిల్లానుండి 7 గురు ప్రతినిధులు రాష్ట్ర సదస్సుకు ఎన్నుకోబడ్డారు.

యార్లగడ్డలో పార్టీనిధి వసూళ్లు

యార్లగడ్డ, ఏప్రిల్ 13

నిన్న యిక్కడ పట్టణ కమ్యూనిస్టు పార్టీ అధ్యర్యాన బహిరంగ సభ జరిగింది.

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ కడియాల రామకృష్ణారావుగారు, తాలూకా కమిటీ సభ్యులు శ్రీ మూలపాటి భాస్కరరావుగార్లు ఉపన్యసించారు.

పార్టీనిధికి రు. 600 లు వాగ్దానం వచ్చింది. ఇందులో రు. 512 లు వసూలైంది. నాయకులకు ఈ నిధి సమర్పించబడింది.

తర్వాత కాజవళంవారిచే "అల్లూరి సీతారామరాజు" బుర్రకథ చెప్పబడింది.

తాడేపల్లిగూడెం లో

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 13

తూర్పు గోదావరిజిల్లా రాజమండ్రి పురం తాలూకా తాడేపల్లిగూడెం గ్రామంలో మార్చి 24 వ తూ 500/- లు వసూలు చేయాలని అంచనాతో పార్టీ సభ్యులందరూ ఒకే జట్టుగా ప్రతి రోజు, పేదలు వారీగా ప్రతి ఒక్క కుటుంబాన్ని కలుసుకుంటూ యున్నారు. ఈ దరిలో జిల్లాకమ్యూనిస్టు నాయకులు శ్రీ పెదపాటి వెంకట్రావుగారు తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ పాలశర్ల వసంతరావుగార్లున్నారు. గ్రామంలో 800 కుటుంబాలను కలుసుకున్నారు.

రూ 800/-- లు వాగ్దానాలు వచ్చాయి. ప్రజలు చాలా వుత్సాహంగా వేశారు. ఒకపేటలో తిరిగేటప్పుడు మాపేటలోనికి రావేమి అని రెండు పేటవారు ఆహ్వానిస్తూ తీసుకవెళ్ళారు. హరిజన పేటలో 80 ఏళ్ళ వృద్ధుడు ఎంతో ఆప్యాయతతో "కమ్యూనిస్టు పార్టీకి విజయం యిదిగో బాబూ నా వంతు 0-1-0 అని యిచ్చి, మన పరిపాలన ఎప్పుడు వస్తాది బాబూ నేను చూడగలనా?" అని దళాన్ని సాగనంపాడు. యిప్పటికి రు. 180-11-0 లు వసూలు వగైరు వచ్చింది.

లేఖలు

సర్వేదళాలకు రిట్రెంచిమెంట్ ఆర్డర్లు

మహాశయా,

ఆంధ్ర ప్రాంతంలో 9 సర్వేదళాలు వున్నాయి. ఇవి 1949 లో పారంభమైనాయి. ఒక్కొక్క దళంలో సుమారు 200 మంది వున్నారు. ఇవి కాకుండా రెండు రేంజి ఆఫీసులు వున్నాయి. ఒక్కొక్క రేంజికి 140 మంది వున్నారు.

వీరిలో మూడవ ఫారం మొదలు బి. ఏ. వరకు చదివినవారు వున్నారు. ఈ నిబ్బందికి 3 నుండి 10 సంవత్సరాల వరకు సర్వీసు వుంది. ఇప్పటికి వీరిలో చాలా మందికి ఇంక్రిమెంటు ఇవ్వలేదు. ప్రొబేషన్ డిక్లేర్ చేయలేదు. ఉద్యోగాలు ఖాయపరచలేదు.

ఇలా వుండగా ఏప్రిల్ 1 వ తేదీన ప్రభుత్వం నుండి రిట్రెంచిమెంట్ ఆర్డర్లు వచ్చాయి. ఈ ఆర్డర్ల ప్రకారం ఈ నెలాఖరుకు కొంతమంది ఇళ్ళకు వెళ్ళవలసి వుంటుంది. ఈ దళాలలో మద్రాసు కేరళ రాష్ట్రాలవారు కొందరున్నారు. వారిపద్ద ఇష్టం కనీసం ఇంటికి వెళ్ళేందుకైనా ఖర్చులకు డబ్బు లేక ఇబ్బంది పడుతున్నారు. లోగడ రెవెన్యూ మంత్రి, ముఖ్యమంత్రి సర్వేదళాల విషయం ఆలోచిస్తామని చెప్పినట్లు పత్రికలలో చదివి కొంత మనఃశాంతి లభించింది. కాని హఠాత్తుగా రిట్రెంచిమెంట్ వార్తవిని వీరు చాలా ఆందోళన చెందుతున్నారు.

ఈ దళాలన్నిటికి పని చూపించలేమని ప్రభుత్వం సాకు చూపించడానికి కూడ అవకాశాలు చాలా తక్కువ. ఎందుచేతననగా ఆంధ్రలో ఈనామా, అగ్రహార గ్రామాలు ఇంకా సర్వే జరగలేదు. అంతేగాకుండా బోర్డు స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం 30 సంవత్సరాల కొకసారి సర్వేసెటిల్మెంటు జరగవలసివుంది. ఇప్పటికి సుమారు 35 సంవత్సరాలు దాటిన గ్రామాలు గూడా వున్నాయి. అంతేగాకుండా ఆంధ్రలో "ఇండివిడ్యుయల్ రైత్వారీ సర్వే" జరగాలనీ, తద్వారా ప్రతిరైతుకు 'పాస్' పుస్తకాలిచ్చి, అందులో ఆకరి భూమివిస్తీర్ణం, శిస్తువివరాలు నమోదు చేయించితే ప్రతిరైతుకు చాలా అనుకూలంగా వుంటుంది. పైవిధంగా సర్వే జరిగితే ప్రభుత్వానికి గూడ ఆర్థికంగా చాలా లాభదాయకంగా వుంటుంది. పైవిధంగా సర్వే జరగాలనే ప్రతిపాదన కూడా వుంది.

ఆంతేగాకుండా తెలంగాణా ప్రాంతంలో ఇంకా సర్వే జరగలేదు. అది సర్వే చేయించినట్లయితే కొంత సిబ్బందికి ఆక్కడికి సరిపెట్టవచ్చు.

అసలే నిరుద్యోగ సమస్యతో సతమతమయ్యే యీ క్లిష్టమైన రోజులలో వీరందరిని నిరుద్యోగులంగా మార్చివేస్తే వీరికి మనగల్గే మార్గంలేదు. అందువల్ల ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పరిశీలించి, రిట్రెంచిమెంటు ఆర్డర్లను తాత్కాలికంగానైనా నిలుపుదల చేస్తారని ఆశిస్తున్నాను.

జి. నరసింహయ్య,
ఏలూరు.

వర్క్ ఛార్జిడ్ కింద పని చేస్తున్న మేస్త్రీలఇక్కట్లు

హైవేస్ డిపార్టుమెంటులో వర్క్ ఛార్జిడ్ క్రింద పనిచేస్తున్న మేస్త్రీలలో కొంతభాగాన్ని ఖాయంచేయటమంటూ కాగితాలపై జరిగినా మిగిలిన వారి విషయంలో అసలు ఏమీ చర్య తీసుకోలేదని చెప్పవలె. కర్రీసుకోల్సు తెరవటం పూర్తి అవటంలేదు. ప్రతి ఏడు ఇవ్వవలసిన ఇంక్రిమెంటు ముఖ్యంగా కృష్ణా డివిజనులో గత 4, 5 సంవత్సరాల నుండి ఇవ్వటం లేదు. ఇచ్చినా కొంతమందికి ఆయా యింజనీర్ల అభిమాన పాత్రులకు హెచ్చుగా ఇవ్వటం జరిగింది. ఒక క్రమపద్ధతి అంటూ లేకపోవటంవలన అన్ని వ్యవహారాలు వక్రమార్గంలోనే నడుస్తున్నాయి.

కృష్ణా డివిజనుకు నిర్ణయించిన సంఖ్య కంటె 45 మంది హెచ్చున్నారు. అదీగాక గత సంవత్సరం ఈ విషయమై కొత్తగా ఉద్యోగము యిచ్చేమంటుగా డివిజనల్ యింజనీరు దృష్టికి తీసుకరావటం జరిగింది. ఇంక్రిమెంటు అడిగితే డబ్బులేదని, గ్రాంటులలో కోత పెట్టారని, పెట్టే సూపర్‌విజన్ చాలటం లేదని ఏదోవిధంగా సమర్థించుకొనటానికి చూస్తున్నారేకాని ఈ పద్ధతులను ఎందుకుఅనుసరించి ఇతరులను బాధపెడుతున్నారో అర్థంకావటంలేదు. ఈ సంవత్సరమయినా స్వేచ్ఛోత్సవ పూర్తిచేసి వారికి రావలసివున్న ఇంక్రిమెంట్లను వెంటనే మంజూరు చేయవలసిందని కోరుతున్నాను.

కె. గోపాలకృష్ణమూర్తి, విజయవాడ.

ఉద్యోగాలు ఇచ్చే తీరు

ఆంధ్ర ప్రదేశ్ జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్ (హైదరాబాద్) జిల్లా ప్రొబేషను ఆఫీసర్ (గ్రేడు-2) ఉద్యోగాలకు అభ్యర్థులకోసం సీనియారిటీ ననుసరించి పంపించవలసిందిగా జిల్లా ఎంప్లాయిమెంటు ఆఫీసర్లకు సూచించగా వారు అర్హతలు గల అభ్యర్థులకోసం సిఫార్సు చేశారు.

జైళ్ళ ఇన్‌స్పెక్టరు జనరలు (హైదరాబాద్) తమ ఆఫీసుకు 27-2-59 తారీఖున 12 గంటలకు హాజరు కావలసిందిగా ఇంటర్వ్యూలు రిజిస్టర్ పోస్టులో అభ్యర్థులకు తెలియచేయగా ఎంప్లాయిమెంటు వారు సిఫార

రేడియో

శుక్రవారం, ఏప్రిల్ 17

విజయవాడ

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-35 వాద్యసంగీతం; 6-40 భక్తి రంజని; 7-0 తె. వార్తలు; 7-15 హైద్రాబాద్ నుండి కిలే; 7-40 గాంధీ చర్చ; మధ్యాహ్నం: 12-30 రుద్రరాజు సుబ్బరాజు; 1-0 కార్మికులకు; 1-30 గణితం - హాస్య నాటిక (5 వ భాగం); 1-45 విశాఖ సంగీతం; 1-50 తె. వా; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె వా; 7-15 గ్రామస్థులకు; 9-15 లలిత సంగీతం: 9-30 మహావీర చరిత్ర; 10-30 సమాప్తి.

హైద్రాబాద్ - బి

ఉదయం: 6-30 సుప్రభాత్; మధ్యాహ్నం: 12-30 ఎస్. పి. సత్యనారాయణ; 1-0 కార్మికులకు; 1-50 తె.వా; 2-10 వీణ; 2-20 రాగధారా; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 9-15 గుహుడు; 9-30 మహావీరచరిత్ర- నాటిక (విజయవాడ నుండి కిలే); 10-30 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, ఏప్రిల్ 15

[మధ్యాహ్నం గం॥ 1 వరకు]

బంగారం ధరలు

మేలిమి: తులం	121	8 0
నగ	121	0 0
పసరాలు	79	0 0
కిండి: 100 తులములకు	202	0 0
తులము	2	1 0

ధాన్యం ధరలు

24 పౌండ్లు	రు 29	0 0
కంకిపన్నాలు	26	8 0
12 పౌండ్లు	25	0 0
అమ్మకాలు	24	8 0
మసూరి	24	8 0

బియ్యం ధరలు

24 పౌండ్లు	రు. 68	0 0
కంకిపన్నాలు	64	0 0
12 పౌండ్లు	60	0 0
అమ్మకాలు	58	8 0
మసూరి	58	0 0

నూనెగింజల ధరలు

నువ్వులు 240 పౌ	57	0 0
కందులు	56	0 0
వల్లపెసలు	61	0 0
పచ్చిపెసలు 230	67	8 0
పచ్చిపెసలు (మొట్టమొ)	64	0 0
పెసరపప్పు దేశవాళి	55	0 0
,, (పంజాబ్)	50	0 0
ధనియాలు 26 పౌండ్లు 45/	52	0 0
ఉలవలు	40	0 0
ఆముదాలు	42	0 0
పంచదార (పుయ్యూరు)	111	8 0
కొబ్బరినూనె డబ్బా	37	0 0
నెల్లూరి రుణము	9	4 0
బెల్లం రుణము	5-0-0	8 8 0
మిర్చి ,,	16-0-0	22 0 0
నీరుల్లి ,,	1-10-0	2 2 0
చింతపండు ,,	6-12-0	12 0 0
నువ్వులనూనె ,,		85 8 0
పేరూరపప్పు 177 పౌ		
జగ్గయ్యపేట		66 8 0
బోడాడ		67 6 0
మానె మణుగు		19 1 0
కేజీ 160 పౌండ్లు		21 12 0
కొబ్బరికాయలు 1000	210-0-0	234-0-0
పంచలు 100		93 4 0
జీలకర్ర		86 0 0
తవుడు		11 8 0
		12 8 0

Beautifully Illustrated Books

For Children from China

The shot gun	Rs. 0 30
The shot gun (Hindi edition)	0 30
The summer holidays	0 30
My childhood	0 35
My childhood (Hindi)	0 35
Our home is the grass land	0 25
Our home is the grass land (Hindi)	0 25
The fox	0 30
The east sea's gift	0 25
The east sea's gift (Hindi)	0 25
The riverside pavilion	0 50
The peasant and his horse	0 30
Granded long beard and granny longskirt	0 30
The two boys	0 40
The two boys (Hindi)	0 40
The shepherd & the dragon	0 40
Thrush fountain	0 30
Thrush fountain (Hindi)	0 30
How the turnip came back	0 30
The adventures of a lead pencil	0 30
The heavenly maid and the mortal	0 25
Commander yang's young pioneers	0 35
A lazy girl's wish	0 35
Little star	0 70
The adventures of the little swallows	0 60
Morning glory	0 40
Plum blossom	0 40
The raindrops	0 40
Chickens and Ears	0 40
Beautiful leaves	0 40
The golden Axe	0 50
Granded Sun	0 40
Wow Wow's house	0 40

Available at: Postage extra

VISALAANDHRA PUBLISHING HOUSE,
Buckinghampet P. O. VIJAYAWADA.
and
PEOPLE'S BOOK HOUSE,
Nehru Road HYDERABAD.

'గిరిజనోద్ధరణ' పేరుతో సాగుతున్న గిరిజన దోపిడి

లఖణాపురం, ఏప్రిల్ 13

శ్రీకాకుళం జిల్లా ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనుల ఆర్థికాభివృద్ధి కొరకు ప్రభుత్వం సహకార సంఘాలను స్థాపించింది. కాని అవి 'గిరిజనుల దోపిడి సంఘాలు'గా తయారై వారిని పీడిస్తున్నవి.

ఈ విషయమై లఖణాపురం పంచాయితీ అధ్యక్షులు శ్రీ ముదిలిబాబు పరాంకుశంగారు, వీరఘట్టం మండల కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు శ్రీ గంగి వెంకటరమణయ్యగార్లు క్రింది ప్రకటన చేశారు.

శ్రీకాకుళం జిల్లాలోని ఏజన్సీ ప్రాంతములలో, నివసించుచున్న గిరిజనుల నుద్ధరించుటకై ప్రభుత్వం పార్వతీపురం తాలూకా కురుపాం, పాలకొండ తాలూకా శీతంపేటలలో ఏజన్సీ ఉన్నతి - సహకార మార్కెటింగు సొసైటీలను ఏర్పాటుచేశారు. ప్రభుత్వ యాజమాన్యమున నడపబడుచున్న ఈ సొసైటీల పనులు పరిశీలిస్తే, వీనిని సహకార సంఘములనుటకంటె ప్రజాపీడక సంఘాలనుట ఉచితం. సహకారసంఘముల పేరుతో జరుగుచున్న ఈ దోపిడీ విధానాన్ని వెంటనే ప్రభుత్వం అరికట్టకపోతే ప్రజాప్రభుత్వమునకు తీరని కళంకం.

గిరిజనులు ఏరితెచ్చిన అడవి ఫలసాయములు క్రొత్తవైనా, తూనికి, కొలతలతో, న్యాయమైన ధరలకు సొసైటీవారు కొని, వారి కవసరమైన ఉప్పు, కిర్సనాయిలు వస్త్రాలా పామాసులు సరసమైన ధరలకు సప్లయిచేసి, గిరిజనుల ఆర్థిక స్థితి నభివృద్ధి చేయుటకై ప్రభుత్వం ఈ సొసైటీలను స్థాపించింది.

సొసైటీ ఉద్యోగులు ప్రయివేటు వర్తకులను దెసరించి గిరిజనులు తెచ్చిన అడవి ఫలసాయములను తమకు నచ్చిన ధరలకు నిర్బంధముగ తీసికొనుచున్నారు. హెచ్చురేట్లు చెల్లించుటకు ప్రయివేటు వర్తకులు సిద్ధపడినా, సొసైటీవారు కేసులు పెడతామని బెదరించుచుండుటచే గిరిజనులు తమ సరకులను విధిలేక తక్కువ ధరలకు ఇచ్చుకొనవలసి వచ్చుచున్నది.

పూర్వజమిందారీ కాలంలో సాగిన దుష్టమైన మొనాపలీ విధానము, కేంద్ర కాంగ్రెస్ ప్రజాస్వామ్య ప్రభుత్వంలో కూడ కొనసాగుచుండుటు, ప్రభుత్వమునకు వారిపట్టికి సిగ్గుచేటు.

గిరిజనులకు న్యాయమైన ధరలు సొసైటీ చెల్లించు చుండుటలేదని వేరే సాక్ష్యం అవసరం లేదు. సొసైటీ కొనబడి, అమ్మకపు బిల్లులు చూసుకుంటే అర్థం కాగలదు. గిరిజనులనుండి కిందట్లాము చింతపండు రు 25 లకు కొని రు 49-8-0 కు చురుచిదమే అమ్ముచున్నారు. ఇది వ్యాపారమో, దోపిడీయో ఊహించాలి. గుత్తవ్యాపారులుగా వ్యవహరించి నాటికి నూరుపాళ్ళు లాభంతీయుట, ప్రజాప్రభుత్వంలో సహకార సంఘాలకు సిగ్గుచేటు.

ఇటు గిరిజనులకు న్యాయమైన ధరలేదు. అటు వినియోగదారులు అధిక ధరలు చెల్లించుటా తప్పలేదు. గిరిజనోద్ధరణ పేరుతో ఈలాంటి పనులు సాగడం శోచనీయం.

ప్రభుత్వం, ప్రజానాయకులు ఈ దోపిడిని వెంటనే అంతమొందించుటకు ఈ దిగువ చర్యలు వైకొనాలని కోరుచున్నాము.

గిరిజనులు తెచ్చిన అడవి ఫలసాయములను సొసైటీ, మరియు వర్తకులు ఉభయులూ కొనవలెను.

సొసైటీ కొన్న సరకులపై ఇతరులకు విక్రయించేటపుడు ఏ పరిస్థితిలోనూ 10 శాతంకంటె లాభము పొందరాదు.

శ్రీ నాగేశ్వరావును గెలిపించండి

అంతర్వేదిపాలెం, ఏప్రిల్ 13

శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగారు కాన్పులూరు ఎలెక్షను సంబంధంలో రాజోలు, అమలాపురం తాలూకాలోని స్కూళ్లను సందర్శించారు. అందరి ఉపాధ్యాయులను సమిష్టిగానూ, విడిగానూ కిల్సుకొని శ్రీ కొత్తపల్లి నాగేశ్వరరావుగారికే ఓటువేసి గెలిపించవలసినదిగా కోరారు. ఉపాధ్యాయులలో అధికసంఖ్యాకులు తమ అనుకూలతను తెలిపారు.

రాజమండ్రి యువజన సభ

రాజమండ్రి, ఏప్రిల్ 12

రాజమండ్రి యువజన సంఘ సమావేశం శ్రీ లోలంగుల లక్ష్మణరావుగారి అధ్యక్షతను ఏప్రిల్ 11 న జరిగింది.

ఈ సమావేశములో కట్టం యువజన సంఘం నిర్మాణ పరిస్థితులపై శ్రీ ముట్టే సుబ్బారావు, చెల్లారావు, పోలంగుల లక్ష్మణరావుగార్లు మాట్లాడారు. 2000 సభ్యత్వం చేర్పించాలని నిర్ణయం తీసుకున్నారు

గ్రామ వ్యవసాయ కార్మిక సమావేశాలు

పెనుమూలి, ఏప్రిల్ 13

గుంటూరు తాలూకా కంతంరాజు కొండూరులో ఈనెల 12 వ తేదీ గ్రామ వ్యవసాయ ప్రాథమిక సభ్యుల సమావేశం జరిగింది. శ్రీ బచ్చలకూరి ఆశీర్వాదంగారు అధ్యక్షత వహించారు.

ఈ దిగువవారితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షులు శ్రీ దొడ్డా సుబ్బారావు, ఉపాధ్యక్షులు శ్రీ దూళ్ళ గోపాలరావు, కార్యదర్శి శ్రీ పెండ్యాల కోటేశ్వరరావు, మరి కొందరు సభ్యులు.

పెనుమూలి గ్రామ వ్యవసాయ కార్మిక ప్రాథమిక సంఘ సభ్య సమావేశం ఈ నెల 13 వ తేదీన జరిగింది ఈ దిగువవారిని కార్యవర్గంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ యిస్తళ్ళ కాంతారావు, కార్యదర్శి శ్రీ వంకాయలపాటి రాఘవయ్య, సంయుక్త కార్యదర్శి శ్రీ సయ్యద్ హుసేన్ సాహెబ్, మరి కొందరు సభ్యులు.

పై సమావేశాలలో తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ సింహాద్రి శివారెడ్డిగారు పాల్గొన్నారు.

జోహార్లు

పెదిరపల్లి, ఏప్రిల్ 12

ఖమ్మంజిల్లా మధిరతాలూకా పెదరపల్లి గ్రామ కమ్యూనిస్టుశాఖా సభ్యుడు పేక్ మస్తాన్ గత సంవత్సరంనుండి కాన్సర్ జబ్బుతో బాధపడి ఏప్రిల్ 9 రాత్రి మరణించాడు. ఆయన మరణానికి గ్రామకమ్యూనిస్టు పార్టీగాక సంతాపాన్ని ప్రకటించుతోంది.

పల్నాడు తాలూకా మృతవీరుల స్మారక చిహ్నం

'తుపాకులచే కమ్యూనిస్టు పార్టీ నశించడం కల్ల'

పల్నాడు మృతవీరుల స్మారకసభలో శ్రీ రావి నారాయణరెడ్డిగారి ఉద్ఘాటన

దాచేపల్లి, ఏప్రిల్ 13

తుపాకీ కాల్పులవల్ల కమ్యూనిస్టు కార్యకర్తలను చంపి, ఆ విధంగా పార్టీని రూపు మాపాలనుకోవటం కలతప్ప వేరుగాదని, పల్నాడు మృతవీరుల స్మారక సభలో ప్రసంగిస్తూ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకులు శ్రీ రావి నారాయణరెడ్డిగారు ఉద్ఘాటించారు.

పలనాడు మృతవీరుల ద్వితీయ స్మారకసభ ఏప్రిల్ 12 వ తేదీన నారాయణపురం (కృష్ణపురమని పేరు కట్టబడిన పూరు)లో జరిగింది. మృతవీరుల పేరు ఎర్రజండాలతో అలంకరించబడిన 4 ప్రధాన, 2 అలంకరణ బండ్లతో పెద్ద పూరేగింపు జరిగింది. రాత్రి 9 గంటలకు శ్రీ బండ్ల ఆదాముగారి అధ్యక్షతను స్మారక స్థూపంవద్ద బహిరంగసభ జరిగింది. సుమారు ఐదువేల మంది ప్రజలు హాజరైనారు.

శ్రీరావినారాయణరెడ్డిగారు సభలో ఉపన్యసించారు వారిలా అన్నారు:

"ఆంధ్ర తెలంగాణాల్లో అనాడొక వెద్దకుట్ర జరిగింది. గాంధీజీ అహింసా సిద్ధాంతాలు వల్లించే కాంగ్రెసు నాయకులు ఇక్కడ కమ్యూనిస్టు పార్టీ నిరూపణామ క్రియలు లేకుండా చేయుటకు కమ్యూనిస్టు కార్యకర్తల్ని హత్యలు జేయాలన్నదే ఆ కుట్ర. ఆ కుట్రలో బలిగావింప బడినవారే 11 మంది కృషీవులు. ఈలాంటి కుట్రలుయిక్కడనేగాదు, ప్రపంచంలో అనేకదేశాల్లో జరిగాయి. కైరో, కార్మిక యోధుల్ని రక్షణ చేసుకోలేక ముంచి, లక్షలాది విప్లవ శక్తులను నాశనం జేసినప్పటికీ కమ్యూనిస్టుపార్టీ నశించిందా? అలా నశించిపోగలదనిదానిభివృద్ధిపొందుతూ యీనాడు ప్రపంచంలో ఒక బ్రహ్మాండమైన శక్తిగా తయారైంది. ఆనాడు హిట్లరు పరుసగా అనేక దేశాల్ని కబళిస్తూ, రష్యా మీదగూడా పడ్డాడు. కాని, అతని కిలటితో పాటే అతడూ నశించాడు. కాని కమ్యూనిస్టు పార్టీ ఎచటనూ లేని శక్తిగా బలపడుతోంది. ప్రపంచంలో, అలాగే భారతదేశంలో, తుదకుదున ఆంధ్రప్రదేశ్‌లో గూడా. కాని ఒక్క విషయం! ఆ కిచ్చి కలల చర్యకపానమే యిటీవల దాచేపల్లిలో జరిగిన హత్య. తుపాకులతో పార్టీ కార్యకర్తల్ని నాశనం చేయటం, ఒక్క దాచేపల్లిలోనే గాక, తెలంగాణా ప్రాంతాల్లో గూడా ఈనాడు అనేకం జరుగుతున్నాయి. ఈ హత్యలలో, మంతకుల్ని కాపాడే దానిలో, మంత్రుల చేయి వుంటుందనేది స్పష్టంగా ప్రతిబింబిస్తున్నది. ప్రజాస్వామ్యాన్ని కమ్యూనిస్టులు భక్షిస్తారని, తామే రక్షిస్తామని అంటారే, మరియిదేనా ప్రజాస్వామ్యమని నేను ప్రశ్నిస్తున్నాను.

నేను రైలు దిగగానే పోలీసువ్యాను నాకంట బడింది. యిక్కడ సిమెంటు కార్మికులు ఉపవాసాలు చేస్తున్నారు. ఎట్టి అలజడీ లేదు. మరి ఈ పోలీసులు దేనికి? కేరళలో, పోలీసుల కెలాంటి పనిలేదు. అక్కడ కూలీలు సమ్మెజేస్తే పెట్టుబడిదార్ల కండగా పోలీసు వెళ్ళి కలసిన పనిలేదు" అన్నారు.

తరువాత, జిల్లానాయకులు శ్రీ వేముల పల్లి శ్రీకృష్ణగారు మాట్లాడారు.

ఆ యవాత, దాచేపల్లి యువకులు "అనాథని పెండ్లి" అనే నాటికను, నాగార్జున సాగర్ నవోదయ నాట్యమండలివారు "భూస్వామి" అనే నాటకాన్ని ప్రదర్శించారు.

పొగాకు కార్మికుల వేతనం పెరుగుదల

పమర్రు, ఏప్రిల్ 12

ప్రభుత్వ లేబరు ఆఫీసరు ఈనెల 4 వ తేదీ పమర్రులో క్యాంపుచేసి స్థానిక పొగాకుకంపనీ యజమానులను పిలిపించి యూనియన్ కోర్కెలమీద సంప్రదింపులు జరిపారు. ప్రస్తుతం రు 1-4-0 యిస్తున్న వేతనాన్ని రు 1-6-0 లకు పెంచుతూ తీర్పు యిచ్చారు. ఫలితంగా ఈ వేతనం పెరుగుదలవల్ల వెయ్యిమంది కార్మికులు లాభం పొందారు.

లారీ వివాదం తీర్పు

పమర్రు, ఏప్రిల్ 10

పమర్రు మోటారు వర్కర్సు యూనియన్‌కు ఎ. పి. జి. 198 లారీ యజమానికి ఏర్పడిన వివాదంలో డైవరుకు ఒక నెల జీతం చెల్లించాలని లేబర్ ఆఫీసర్ తీర్పు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ డెమొక్రటిక్ పార్టీ జిల్లా మహాసభలు

ఏలూరు, ఏప్రిల్ 11

ఆంధ్రప్రదేశ్‌లో డెమొక్రటిక్ పార్టీ ఆయా జిల్లా మహాసభలు క్రింది తేదీలలో జరుగుతాయని ప్రదేశ్ డెమొక్రటిక్ పార్టీ కార్యదర్శి శ్రీ యం. రాజేశ్వరరావుగారు (యం. యల్. ఏ) వ్రాస్తున్నారు.

పశ్చిమ గోదావరి ఏప్రిల్ 23, గుంటూరు 24, నెల్లూరు 25, కృష్ణా 26, తూర్పు గోదావరి మే నెల 4, విశాఖ 5 శ్రీకాకుళం 6, నిజామాబాద్ 9, ఆదిలాబాద్ 10, కర్నూలు 13, అనంతపురం 14, కడప 15, చిత్తూరు 16.

విజయవాడ రైతు మహాసభ సన్నాహాలు

విజయవాడ, ఏప్రిల్ 15

విజయవాడ తాలూకా 5 వ రైతు మహాసభ కానూరులో ఏప్రిల్ 19, 20 తేదీలలో జరుగుతుంది

మహాసభను జయప్రదం చేయడానికి ఈనెల 12 వ తేదీన కానూరులో రైతు కార్యకర్తల సమావేశం జరిగింది. శ్రీ నూకిక్క సుబ్బారావుగారు అధ్యక్షులుగా, శ్రీ దేవభక్తుని వెంకటేశ్వరరావుగారు కార్యదర్శిగా ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకొన్నారు.

సభలు సమావేశాలు

ఎల్లూరు జిల్లా రాపూరు తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘ ప్రథమ మహాసభ వాడలకూరు బోర్డు హైస్కూల్ భవనంలో ఏప్రిల్ 18, 19 తేదీలలో జరుగుతుంది.

• • •

తణుకు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం ఏప్రిల్ 26 వ తేదీన అత్తిలి కమ్యూనిస్టు పార్టీ ఆఫీసులో జరుగుతుంది.

• • •

బాల్ బేడ్‌మింటన్ జూనియర్, సీనియర్ ఫ్రెండ్స్ టోర్నమెంట్సు మే 2 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు స్పోర్ట్సుక్లబ్ ఆసోసియేషను, తణుకు ఆధ్వర్యాన తణుకు బోర్డు మున్సిపల్ స్కూల్సు ఆటస్థలంలో జరుగుతాయి. దరఖాస్తులు ఏప్రిల్ 18 లోగా టోర్నమెంట్సు సెక్రటరీకి అందజేయాలి.

* * *

శ్రీ నూకేశ్వరీ యువజన సంఘం ఆధ్వర్యాన చింతలపాడులో ఏప్రిల్ 27, 28, 29 తేదీలలో ఆటల పోటీలు జరుగుతాయి ఇవి నందిగామ, జగ్గయ్యపేట తాలూకాలకు మాత్రమే పరిమితం. దరఖాస్తులు ఈ నెల 20 వ తేదీ నాటికి కార్యదర్శికి చేరాలి.

• • •

గన్నవరం తాలూకా కమ్యూనిస్టు కౌన్సిల్ సమావేశం ఏప్రిల్ 17 వ తేదీ ఉదయం 8½ గంటల నుండి పెద్దపరిగి రాలలో జరుగుతుంది.

తాలూకా కార్యవర్గ సమావేశం 16 వ తేదీ రాత్రి పెద్దపరిగి రాలలో జరుగుతుంది.

పరిశ్రమలలో రోజు రోజుకూ పెరుగుతున్న నిరుద్యోగం

ప్రభుత్వ, యజమానుల వైఖరులను ఖండిస్తూ విశాఖబహిరంగసభలో తీర్మానం

విశాఖపట్టణం, ఏప్రిల్ 12

"ఆంధ్రదేశంలో కొన్ని పరిశ్రమలలో రిట్రెంచిమెంటు రూపంలోనూ, కొన్నిటిలో లే ఆఫ్ రూపంలోనూ, మరికొన్నిటిలో రిటైర్మెంటు, కార్మికులు చనిపోవడంవల్ల, యేర్పడ్డ ఖాళీలను భర్తీ చేయకుండానూ, మరికొన్నిటిలో పెరిగిన పనికి తగినట్లు వీబ్బందిని నియమించకుండా వున్నారు. పరిశ్రమల యజమానులు తమ లాభాల పెంపుదలకై వున్న కార్మికులపై పని భారాన్ని పెంచుతూనూ, ఎక్కువ మంది కార్మికులను నిరుద్యోగానికి గురిచేస్తూనూ తీసుకొంటోన్న చర్యలవల్ల, రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ప్రభుత్వం తలపెట్టిన పుష్కోశకల్పనా కియాన్వేషి విఘాతం కిందతోందనీ ప్రభుత్వం అట్టి సందర్భాలలో జోక్యం కల్పించగోని రిట్రెంచిమెంటు, ఇనిభారం పెరుగుదల జరగకుండా, చర్యలు తీసుకోవా" అనిన్నా విశాఖపట్టణంలో జరిగిన సభలో తీర్మానించారు.

విశాఖపట్నం మున్సిపల్ స్టేడియంలో ఏప్రిల్ 11 వ తేదీన కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన శ్రీ వీరయ్యగార్ (జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి) గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

సభలో పాల్గొన్న శ్రీ బండ్ల సత్యనారాయణగారు మాట్లాడుతూ "ఈ సభ ప్రజాస్వామికానికి ప్రమాదం కమ్యూనిస్టులకు కాదని, సాధించిన కొద్దిపాటి ఆర్థిక రాజకీయాభివృద్ధి వైనాచారి ఓర్వలేని సోషలిస్టు వ్యతిరేక శక్తులకు మాత్రమే నని అన్నారు. వీరి కట్టుబడి ప్రభుత్వంపైనా, కాంగ్రెసుసంస్థపైనా గట్టిగా యింకా వున్నందువలనే కాంగ్రెస్ మాటలకు చేతలకు విపరీతమైన వ్యత్యాసం కన్పిస్తోందన్నారు. యిందుకు భిన్నంగా కమ్యూనిస్టులు అధికారంలోనున్న అటు వైపునూ, యిటు కేరళలో ప్రజాస్వామికానికి మూలబందమైన సాధారణ ప్రజల భౌతికాత్మక శక్తిని, బలపరచు, భాగస్వామ్యాన్ని పెంపొందిస్తున్నారు. ఫలితంగా ప్రణాళికలు జయంపొంది, అభివృద్ధి సాధించబడుతోందని వివరించారు.

ఆంధ్ర సిమెంటు కార్మిక సమ్మెకు సమర్థనిస్తూ, ఈ విషయంలో యజమానుల, ప్రభుత్వవైఖరులను ఖండిస్తూ తీర్మానించారు. (వి. వి.)

మార్కాపురం తాలూకా రైతు సంఘం

ఎర్రగొండపాలెం, ఏప్రిల్ 10

మార్కాపురం తాలూకా ముడిచేముల గ్రామంలో ఏప్రిల్ 9వ తేదీన తాలూకా రైతుసంఘ కార్యవర్గ సమావేశం జరిగింది. శ్రీ గోసు పాపిరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

రైతు సమస్యలనుగూర్చి చర్చించిన తరువాత తాలూకా రైతు సంఘమునకు నిధి వసూలు చేయాలనీ, రైతుసంఘములో సభ్యులను విరివిగా చేర్పించాలనీ నిర్ణయాలు తీసుకొన్నారు

భీమునిపట్నం తాలూకాలో పార్టీనిధి వసూళ్లు

తగరపువలస, ఏప్రిల్ 12

భీమునిపట్నం తాలూకాలో పార్లమెంటు సభ్యులు శ్రీ జె. వి. కె. కృష్ణరావు, తాలూకా కౌన్సిల్ సభ్యులు శ్రీ రామానాయుడు, శ్రీ తోగారావు, శ్రీ నరసింహులు, శ్రీ సత్యాలి, శ్రీ పిరాస్వామి, మరి కొందరుతో ఈనెల 12 వ తేదీ పార్టీ నిధికొరకు తగరపువలస, చిట్టివలస, సంతపేట మొదలగు గ్రామాల్లో పర్యటించి రు 500/-లు వరకు వాగ్దానాలు చేయించారు. రు 300/- వగదువచ్చింది.

వెంపటి గ్రామంలో బహిరంగసభ

వెంపటి, ఏప్రిల్ 12

నల్లగొండ జిల్లా మూర్యాపేట తాలూకా వెంపటి గ్రామంలో ఏప్రిల్ 11వ తేదీ రాత్రి 200 మందికృషకులు కూలీలు, కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ఊరేగింపు బయలుదేరి పార్టీ కార్యాలయముముందు బహిరంగసభ జరిపారు. శ్రీ డి. భగవాన్ రెడ్డి (పంచాయితీ అధ్యక్షులు) అధ్యక్షత వహించారు.

తాలూకా కమ్యూనిస్టుకమిటీ సభ్యుడు శ్రీ జ. రాఘవరెడ్డిగారు ఉపన్యసించారు.

శింగుపాలెం

రేపల్లె తాలూకా శింగుపాలెం గ్రామ యువజనసంఘం సమావేశం శ్రీ యలమంచి రాధాకృష్ణమూర్తిగారి అధ్యక్షతను ఈనెల 9 వ తేదీన జరిగింది గ్రామ యువజనసభ్యులు కార్యక్రమాన్ని ఎన్నుకొన్నారు.

సంక్షిప్తవార్తలు

పసుమర్రు

గుడివాడ తాలూకా పసుమర్రు పంచాయితీ ఆధ్వర్యాన ఈ నెల 12 వ తేదీ విద్యార్థులకు ప్రారంభోత్సవం జరిగింది. అసిస్టెంటు యింజనీరు శ్రీ వి. రాఘవరావుగారు సభకు అధ్యక్షత వహించారు. కన్‌స్ట్రక్షను అసిస్టెంటు యింజనీరు సి. వెంకటేశ్వరరావుగారి ప్రారంభోత్సవం చేశారు.

పాఠశాలలో విద్యుద్దీపాలు, కొత్త రేడియోను జూనియర్ యింజనీరు ప్రకాశరావుగారు ప్రారంభోత్సవం చేశారు.

లోకల్ డెవలప్‌మెంటు వర్క్సు క్రింద పంచాయితీ చేయించిన మెటల్ రోడ్డు, ఎక్సటెన్షన్ బిల్డింగుకు ఎక్సు ప్లానింగు ఇంజనీరు పరిపాలనాధికారి గారు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా ప్లానింగ్ ఇంజనీర్ శ్రీ రామలింగయ్యగారు అధ్యక్షత వహించారు.

ప్లానింగు వర్క్సుక్రింద పంచాయితీకి 10 వేల రూపాయలు మంజూరు చేశారు.

పిఠాపురం

పిఠాపురం హైస్కూలు విద్యార్థుల తలిదండ్రుల సంఘ సమావేశం ఈనెల 8 వ తేదీ శ్రీ నడిపల్లి వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతను జరిగింది. శ్రీ యం. భావవాచారి, దాట్లకు సీతారామరావు, శ్రీ పసుపులేటి రంగనాయకులు, శ్రీ ఎ. సోమసుందర్, శ్రీ బాలాంత్రపు వెంకట్రావుగార్లు ఉపన్యసించారు.

1958 - '59 లో రెండు మూడు ఫారాలలోని కొన్ని డివిజనులకు తెలుగు పండితులు లేకపోవడంవల్ల విద్యార్థులకు పాఠాలు జరగలేదు. అందువల్ల తెలుగు పరీక్షలలో విద్యార్థులకు మినహాయింపు యివ్వాలని కోరుతూ తీర్మానించారు.

రెవిన్యూ మంత్రి శ్రీ పుట్టి సభకు సంతాపం వెల్లడించారు.

ఏలూరు

పశ్చిమ గోదావరిజిల్లా నాయీబ్రాహ్మణ మహాసభ సందర్భంలో ఈనెల 6 వ తేదీ రాత్రి, మంగళ వాయిద్య కళాప్రదర్శనాలు జరిగాయి. సభకు శ్రీ నవుమూరి ముసలయ్యగారు అధ్యక్షత వహించారు. నెబాత్ ఖాన్, దప్పళి, వీరంగ మేళం, పాలికళ ప్రదర్శనలు ఇవ్వబడ్డాయి.

శ్రీ పసుమర్తి రాజారావు, శ్రీ నాదస్వర శిఖామణి శ్రీ అత్తులూరి పర్వతాలు రావుగార్లు సంగీత వాయిద్య కళా నైపుణ్యాన్ని గురించి మాట్లాడారు.

కొండపర్రులో జరిగిన బహిరంగసభకు శ్రీ రంభా వెంకటప్పయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ దామరాజు వెంకట్రావు (ఏలూరు పురపాలక సంఘాధ్యక్షులు) శ్రీ పొన్నాడ వెంకటాద్రిగార్లు మాట్లాడారు.

అనంతరం అంబూరు వాస్తవ్యులు శ్రీ కె. సి. శిఖామణి, రాజగోపాలగార్లు నాదస్వరాలు, తిరుపతివాస్తవ్యులు శ్రీ సి. యం. మునిరామయ్య, బెంగుళూరు వాస్తవ్యులు శ్రీ పమ నిస్వామిగార్లు నాదస్వరాలు చేశారు.

జిల్లా సంఘానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు:

అధ్యక్షులు శ్రీ నవుమూరి ముసలయ్య, ఉపాధ్యక్షులు శ్రీ నిలుమోలు రాఘవయ్య, శ్రీ కొయివాడ సింహాచలం, కార్యదర్శి శ్రీ పసుమర్తి రాజారావు, సంయుక్త కార్యదర్శులు శ్రీ చోడవరపు అప్పలనాయుడు, శ్రీ పెరటూరి సోమన్న, కోశాధికారి శ్రీ తమ్మిడి వెంకన్నగార్లు, మరో పదిమంది కార్యవర్గ సభ్యులు.

బరంపురం

ఆంధ్ర సంస్కృతిసమితి ఆధ్వర్యాన ఉగాది ఉత్సవములు ఆంధ్ర భాషాభివర్ధనీ సమాజమందు చాల వైభవంగా జరిగాయి.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా పెదకుద్దాలి పంచాయితీ యేరియాలో ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకు 25-4-1959 వ తేదీ సాయంత్రము 4 గంటలవరకు పెదకుద్దాలి పంచాయితీ ఆఫీసులో సీలువేసిన టెండర్లు పంచాయితీ ప్రసిడెంటుగారిచే తీసుకోబడును. టెండరు మరకులు యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవలెను.

1. కంకరకొట్టు చేయుట: ఎస్టిమేటువిలువ రు 7950/-, ధరావతు రు 400
2. రబ్బీషుకొట్టు చేయుట: ఎస్టిమేటువిలువ రు 850/-, ధరావతు రు 45.
3. గుండ్లపూడ్చు మట్టిపనులు: ఎస్టిమేటువిలువ రు 495/-, ధరావతు రు 25.

మొత్తం రు 9325 లు.

యస్. భాస్కరరావు,
ప్రెసిడెంటు పంచాయితీ, పెదకుద్దాలి.

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా దగ్గిరాల పంచాయితీకి 1959-60 సంవత్సరం యీ దిగువ అమ్ముకములు కట్టలు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడు చున్నవి సదరు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని వారి అధికారము పొందిన వారిచే గాని 22-4-1959 వ తేదీ సాయంత్రము 3-30 గంటల వరకు తీసుకొనబడి అదేరోజు సాయంత్రము 4 0 గంటలకు తెరవబడును. టెండరు మరకులు యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

1. స్టేషనరీ సామాను సప్లయి చేయుట డిపాజిటు రు 10/-
2. తెల్లకిరసనాయిలు, అగ్గిపెట్టెలు సప్లయిచేయుట: డిపాజిటు రు 25/-
3. కిరోసిన్ లాంతరు సామానులకు నీళ్ళుచేయుట. డిపాజిటు రు 5/-
4. రోడ్లకు నీళ్ళుచల్లుట డిపాజిటు రు 50/-

(సం) వి. సాంబశ

టిబెట్ పై చైనా ఆధిపత్యం

భారతదేశం గుర్తిస్తున్నదనీ, అయితే టిబెట్ స్వపరిపాలనాధికారం భగ్నం కాకూడదని ప్రధాని నెహ్రూ

మద్రాసు, ఏప్రిల్ 14

టిబెట్‌పై చైనా ఆధిపత్యాన్ని భారతదేశం ఇప్పటికీ గుర్తిస్తూండి అదే సమయంలో టిబెట్ ప్రజల తమ ప్రాంతాలకు స్వయం పరిపాలనాధికారాన్ని కొనసాగించుకోగలుగుతాయనీ, ఆ అధికారాన్ని అనుభవించగలుగుతారనీ కూడా భారతదేశం ఆశిస్తూంది" అని ప్రధాని నెహ్రూ, నేడు మద్రాసు పెరేనాలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ చేసిన ప్రసంగంలో అన్నారు

టిబెట్ సమస్య గురించి ఆయన మాట్లాడుతూ అన్నారు

"ఆ చాలా జటిలమైన సమస్య కనుక దీనిని గురించి నిరంతరంగా ప్రస్తావించవలసి వుంటుంది.

అయితే, ఢిల్లీలో ఇదివరకే చెప్పినట్లు ఈ సమస్యను గురించి ఆలోచించే టప్పుడు మూడు విషయాలను మన దృష్టిలో ఉంచుకోవాలి ప్రభుత్వ పరిధులలోవున్న మేము భారతదేశ భద్రతను దృష్టిలోవుంచుకోవాలి మన దేశభద్రత కిష్టమని ఎవరో భంగం కలిగిస్తున్నారనిగాని, దానికోసం తక్షణ ప్రమాదం సంచుకొచ్చిందని గాని, మేము అర్థంచేసుకోవాలి అయితే భవిష్యత్తులో వచ్చేదుగల పరిణామాలను గురించికూడా ఆలోచించవలసివుంది

రెండవ విషయం టిబెట్‌తో అన్ని రకాలుగానూ, అందులోనూముఖ్యంగా ఒక పొరుగు దేశమయిన చైనాతో, సత్సంబంధం కలిగివుండాలన్నదే మా మూడవ లక్ష్యం మూడవది టిబెట్ ప్రజలకు పూర్వభూతి భారత ప్రజలందరికీ ఈ పూర్వభూతి ప్రగాఢం

వివిధ సంధి పత్రాల్లో నిర్దేశించిన ప్రకారం టిబెట్ సమస్య పరిష్కారం అవుతుందని ఆశించాము అంటే చైనాకు టిబెట్‌పై ఆధిపత్యమూ దాని సార్వభౌమాధికారమూ, టిబెట్ ప్రాంతానికు పూర్తి స్వపరిపాలనాధికారమూ ఉంటాయి

టిబెట్ ప్రజలకు ఈ పాక్షిక స్వపరిపాలనాధికారం లేదనే ఈ సమస్యకు తీవ్ర సాధ్యదయిన, ఉద్యమ్రతాలు ప్రదమయిన పరిష్కారాన్ని నేను ఊహించలేను ఈ విషయాన్ని చైనా ప్రభుత్వమూ, ప్రపంచమూ అంగీకరించాయి

టిబెటన్‌లు చైనా జాతివారుకాదు టిబెట్ చైనా జాతివారు. టిబెట్లు టిబెట్లే చైనీస్ కాదు ప్రత్యేక దేశం

ఈ రెండు జాతులు శతాబ్దాల తరబడి పరస్పరంగానూ సంక్లిష్టంగా జరిగాయి కాబట్టి చైనా టిబెట్ పై ఆధిపత్యాన్ని కొనసాగించుకోవాలి

టిబెట్ ప్రజలు తమ సాంఘిక వ్యవస్థ మార్పులను తమకు కావలసినట్లు కొనసాగించుకోగలరనీ, ఆ ఆధికారాన్ని అనుభవించగలరనీ మేము ఆశిస్తున్నాము ఇటీవల వారిని ఒకటి రెండు సార్లు, అణచివేయగలరనీ, టిబెట్ ప్రజలకు చైనా ప్రత్యేక స్వరూపం కలిగివుండాలనీ మేము ఆశిస్తున్నాము